Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

గురువారం, మార్చి 12, 2026 | సంపుటి - 20 | సంచిక 182 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

- 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్
- రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం
- సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రక టించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామిక ఆవడం విశేషం. 2లో



తెలంగాణ నూతన గవర్నర్‌గా

# శివప్రతాప్ శుక్లా

## రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం

## సిఎం రేవంత్ తదితరుల హాజరు

హైదరాబాద్ : తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. తరువాయి 2లో

## కడియం, దానంలకు

# బిగ్ రిలీఫ్

## ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే

## వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు





- తుది తీర్పు వెలువరించిన స్పీకర్ ప్రసాదరావు
- తీర్పును స్వాగతించిన దానం, కడియం
- నేడు సుప్రీంలో కేసు తుది విచారణ

"పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తుది తీర్పును ప్రకటించారు."

హైదరాబాద్ : తాజా విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు ఊరట లభించినట్లయ్యింది. ఇదిలాఉంటే.. గురువారం సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 2లో




2

## ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం

లాస్ ఏంజిల్స్ : ప్రపంచ సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి పెద్ద వేడుక 'ఆస్కార్స్ 2026' 98వ అకాడమీ అవార్డ్స్ కు సర్వం సిద్ధమైంది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందించేందుకు లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అగ్రశేణి హాలీవుడ్ తారలు, ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు ఒకే వేదికపై సందడి చేయనున్నారు.

## పశ్చిమాసియా యుద్ధంపై

# రాజకీయాలా



- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళ పర్యటనలో మోడీ గాటు విమర్శలు

తిరువనంతపురం : ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువ రాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. తరువాయి 2లో

తాను పార్టీ మారలేదు..

## కాంగ్రెస్‌లో చేరలేదు

- బిఆర్ఎస్ ఏనాడూ అలా నోటీసులు ఇవ్వలేదు
- కెసిఆర్ అంటే ఇప్పటికీ గౌరవం ఉంది
- తనపై ఫిర్యాదు చేసే అధికారం కౌశిక్ రెడ్డికి ఎక్కడిది
- స్పీకర్ తీర్పును స్వాగతించిన దానం నాగేందర్

2

నైతిక విలువలు

## నా ఒక్కడికేనా

- కెసిఆర్ కూడా నైతికత పాటించారా.
- ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఎలా ఇచ్చారు
- స్పీకర్ తీర్పును స్వాగతించిన కడియం శ్రీహరి

## ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్ 2





## భారీ అగ్నిప్రమాదం

- ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం
- సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

అమరావతి : రాజధాని ప్రాంతంలో అగ్ని ప్రమాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్ అండ్‌టి స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుతయ్యాయి. తరువాయి 2లో

## సంక్షేమం, అభివృద్ధిని

# ప్రజల్లోకి తీసుకెళ్లండి

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు
- ఉగాదికి 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు
- రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు
- కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి : సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు -ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. తరువాయి 2లో

## ఆంధ్రాను

# అప్పులకుప్ప చేసారు



- ఆదాయం తగ్గింది...అప్పులు పెరిగాయి
- పెట్టుబడుల పేరుతో మభ్య పెడుతున్నారు
- అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పిన కాగ్
- మీడియా సమావేశంలో బాబు పాలనపై జగన్ విమర్శలు

అమరావతి : చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ఆదాయం తగ్గింది.. అప్పులు పెరిగాయన్నారు. తాను చెప్పిన విషయాలనే కాగ్ రిపోర్టు చెప్పింది అని అన్నారు. తరువాయి 2లో

# కడియం, దానంలకు బిగ్ రిలీఫ్

బుధవారం తీర్పు వెలువరించారు. ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరికి క్లీన్ చిట్ ఇవ్వండతో మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. అయితే టెక్నికల్‌గా ఇది రుజువు కాకపోవడంతో దీనిని స్పీకర్ తిరస్కరించారు. ఈ క్రమంలో నేటి సుప్రీం విచారణలో ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా–భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్–అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు.

# భారీ అగ్నిప్రమాదం

మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాల వల్లా అగ్నిప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా పోలీసులు నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చే వరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడే మోహరించి చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో వెలగపూడి ప్రాంతంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది.

## ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయం దారుణం

### లోక్‌సభలో లేవనెత్తుతాం అన్న సురేశ్ రెడ్డి

న్యూఢిల్లీ,మార్చి11 : తెలంగాణలో పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో లేవనెత్తుతామని ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి వెల్లడించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని అపహాస్యం చేసినట్టేనని పేర్కొన్నారు. రాజ్యాంగంలో మార్పులు కావాలని కాంగ్రెస్ కేంద్ర నాయకులు, రాహుల్ గాంధీ మాట్లాడుతున్నా, తెలంగాణలో దీనికి పూర్తి వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఒక పార్టీ నుంచి గెలిచి, మళ్లీ ఇంకో పార్టీ నుంచి పోటీ చేసిన విషయం స్పష్టంగా రుజువులున్నా కూడా స్పీకర్ ఇచ్చిన తీర్పు నవ్వుల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తీర్పులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని సూచించారు. కేసీఆర్ తమకు ఇచ్చిన ఆదేశాలన్నింటినీ పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్నామని, పార్టీ ఫిరాయింపులపై కూడా పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

# తాను పార్టీ మారలేదు.. కాంగ్రెస్‌లో చేరలేదు

హైదరాబాద్ : తాను బిఆర్ఎస్ ప ఆర్టీ మారలేదని, అలాగే తాను పార్టీ మారానని ఏనాడు పార్టీ నుంచి నోటీసులు రాలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. స్పీకర్ అనర్హత విషయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని దానం నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపీగా పోటీ చేయడం తన వ్యక్తిగత విషయమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఏరోజు పనిచేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తనకు ఎప్పుడూ విప్ ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ పరిధిలో తాను ఎక్కడా పోరపాటు చేయలేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెలువరించారు. రెండు పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు సభ్యులు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. దీంతో దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు బిగ్ రిలీఫ్ లభించింది. ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. 'నేను కేసీఆర్‌కు జవాబుదారీగా ఉంటాను.. ఇన్ని రోజులు నాపై ఫిర్యాదు చేసిన వాళ్ల గురించి మాట్లాడలేదు. నాపై ఏ అధికారంతో ఫిర్యాదు చేశారని ఇప్పుడు అడుగుతున్నాను. నాపై కొందరు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేశారు. స్పీకర్ పరిధిలో నేను ఏ తప్పూ చేయలేదు. తీర్పు ఎలా ఉన్నా నాకు ఒకే. ఉప ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే సిద్ధమే. పాదయాత్ర చేసి మళ్ళీ గెలుస్తాను. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. ఉపఎన్నిక వస్తె భయపడేది లేదు. పోటీ చెయ్యడానికి జీనా బితిప। స।జీటా. నేను కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు.. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చెయ్యలేదు. హైదరాబాద్ వాసిగా నాకు ఎప్పటికైనా ఎంపీ అవ్వాలని నా కోరిక.. అందుకే నేను ఎంపీగా పోటీ చేశానని తీర్పు తరవాత మీడియాతో వెల్లడించారు. తనకు క్రమశిక్షణ పరంగా ఏవైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటే కెసిఆర్‌కు అధికారం ఉందన్నారు. తనపై కేసు వేయడానికి కౌశిక్ రెడ్డి ఎవరని అన్నారు. తనకు కెసిఆర్ అంటే గౌరవం ఉందన్నారు.

# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్దామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగ దారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టా÷-గ్గ్ం÷ట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంటప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమర్థ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మె÷-జ్గ్ం÷న్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని సీఎం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్‌ను ముందుకు తీసుకువచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ.14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుందన్నారు. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని... 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్ట్‌ను 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. పిటిషన్ కల్చర్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలని... అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని తెలిపారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, మంత్రులు పాల్గొన్నారు.

# ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

ఈ ఏడాది ఆస్కార్ వేదికపై భారతీయ నటి ప్రియాంక చోప్రా కూడా ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నారు. రాబర్ట్ డౌనీ జూనియర్, అన్నే హాత్‌వే, గ్వినేత్ పాల్ట్రో, పాల్ మెస్కల్ వంటి ప్రముఖ స్టార్స్‌తో కలసి ఆమె వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు. 98వ అకాడమీ అవార్డ్స్ ఈనెల 15న ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు లాస్ ఏంజెల్స్‌లోని ప్రఖ్యాత డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరగనున్నాయి. కాల వ్యత్యాసం కారణంగా భారతదేశంలో ఈ వేడుకలను మార్చి 16 సోమవారం వేకువ ఝామున 4:30 గంటల నుంచి వీక్షించవచ్చు. తారల తళుకులతో రెడ్ కార్పెట్ ఈవెంట్ ప్రారంభమ వుతుంది. ఆ తర్వాత అవార్డుల ప్రదానోత్సవం మొదలవుతుంది. ప్రముఖ హాస్యనటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత కోనన్ ఓబ్రియన్ వరుసగా రెండో ఏడాది కూడా ఈ వేడుకలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ ప్రేక్షకులు ఆస్కార్స్ వేడుకలను డిజిటల్, టెలివిజన్ ప్లాట్‌ఫామ్‌లలో వీక్షించవచ్చు. స్టార్ మూవీస్‌లో ఉదయం 4:30 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఉదయం చూడలేని వారి కోసం అదే రోజు రాత్రి ఈ వేడుకను పునః ప్రసారం చేయనున్నారు. అలాగే జియో హాట్‌స్టార్ యాప్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

బుధవారం కేరళలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోదీ అన్నారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

### ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్,పలు నౌకలు ధ్వంసం

టెహ్రాన్,మార్చి11 : చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంసమయ్యాయి. తాము చేపట్టిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023–2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

# నైతిక విలువలు నా ఒక్కడికేనా

హైదరాబాద్ : అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. ప్రస్తుతం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో తనకు సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎదుర్కొంటానని.. ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తింస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు. టీడీపీ శాసనసభా పక్షం బీఆర్ఎస్‌లో విలీనం కాకముందే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంత్రిని చేశారని, ఇది నైతికమా? అని సవాల్ విసిరారు. రాజకీయంగా తమను ఎదగకుండా చేయడానికే కేసీఆర్ జిల్లాల విభజన చేశారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఎంతో చరిత్ర ఉన్న వరంగల్‌ను ఆరు జిల్లాలుగా చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించి నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సిద్ధాంతపరంగా విభేదించానని ఎమ్మెల్యే అన్నారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రైవేట్ యూనివర్సిటీలు ఇవ్వడానికే తన స్థానంలో సబితను విద్యాశాఖ మంత్రిని చేశారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు తాను వ్యతిరేకమని.. అన్ని విషయాలు త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు.

# ఆంధ్రాను అప్పలకుప్ప చేసారు

2023–2024లో ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2,36,486 కోట్లు అని తెలిపారు. 2023–2024లో రాబడులు రూ.1,70,767 కోట్లు, చంద్రబాబు వచ్చాక తొలి ఏడాది ఖర్చు రూ.2,49,906 కోట్లు అని, రాబడులు రూ.1,68,024 కోట్లు మాత్రమేనన్నారు. వైసిపి మీద తప్పుడు ప్రచారాలు చేస్తూ మరోవైపు ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్నారని, చేస్తున్న అప్పుల్ని బయటకు రానీయకుండా దాచేసే ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పారు. 2024–25లో చేసిన బడ్జెట్ అప్పులు రూ.60,485 కోట్లని వీళ్ల ప్రభుత్వం చెబుతోందని, కాని కాగ్ మాత్రం ఆ ఏడాదిలో చేసిన అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పింది అని వైఎస్.జగన్ అన్నారు. చంద్రబాబు హయాంలో రెవిన్యూ లోటు రూ.60,285కోట్లు అని అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గింది, ఖర్చులు పెరిగాయని విమర్శించారు. సిఎం చంద్రబాబు వచ్చాక రెవిన్యూ లోటు 56 శాతం పెరిగిందన్నారు. రాబడులు తగ్గాయని, ద్రవ్య లోటు 30 శాతం పెరిగిందని తెలిపారు. కోవిడ్ ఉన్నా.. ఆదాయాలు తగ్గినా తాము హామీలు నెరవేర్చామని కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులు అమాంతం పెంచారని ధ్వజమెత్తారు. నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత వరకు అప్పు తీసుకోవచ్చో కేంద్ర ప్రభుత్వం విధించే ఆ పరిమితి నెట్ బారో సీలింగ్ పరిధి దాటిందని చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోచిపెట్టడమే సరిపోతుందని ఎద్దేవా చేశారు. మట్టిని, ఇసుక, భూములు, లిక్కర్ దేన్ని వదలడం లేదు అని ఆరోపించారు. అన్నింట్లో దోపిడీయేనన్నారు. ప్రభుత్వానికి ఆదాయానికి ఎలా వస్తుంది, ప్రజలకు సంక్షేమం ఎలా అందుతుంది, వీళ్ల దోపిడికి వైజాగ్‌లో జరిగిన భూదోపిడీయే నిదర్శనం అని అన్నారు. ఓవైపు తమపై తప్పుడు ప్రచారాలు చేస్తారని మండిపడ్డారు. అప్పులు చేస్తారు ? ఆ అప్పులు బయట పడకుండా దాచేసే ప్రయత్నం చేస్తారు అని నిప్పులుచెరిగారు. కాగ్ రిపోర్టులో అప్పులు రూ.81,082.51 కోట్లు, కానీ అసెంబ్లీలో రూ.60,485.40 కోట్లు ఉందన్నారు. సుమారు రూ.20 వేల కోట్లు వ్యత్యాసం ఉంది అని అన్నారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాలతో ప్రజలు ఒరిగింది సున్నా అని విమర్శించారు. 2024–25లోనే పరిమితికి మించి రూ.17,953 కోట్లు అధికంగా అప్పులు తీసుకువచ్చారని? ఇక 2025–26 ఏడాదిలో పరిస్థితి ఇంతకన్నా కూడా ఘోరంగా ఉంది అని చెప్పారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు తెచ్చిన మొత్తం అప్పులు రూ.3.2 లక్షల కోట్లు అని అన్నారు. తమ హయాంలో చేసిన అప్పుల్లో 96 శాతం అప్పులు ఈ రెండేళ్లలోనే చేశారు అని తెలిపారు. తమ ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు కేవలం రూ.3.31 లక్షల కోట్లు మాత్రమేనన్నారు. ఎవరు జాగ్రత్తగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించారు, ఎవరు ఆర్థిక వ్యవస్థను డ్యామేజ్ చేశారన్నది కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడంలేదు అని చెప్పారు. విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతి, దోపిడీ కారణంగా రాష్ట్రానికి ఆదాయాలు రావడం లేదు అని అన్నారు. వనరులన్నింటినీ కూడా దోచేసి సొంత జేబులు నింపుకుంటున్నారు అని దుమ్మెత్తిపోశారు.

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

**డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి**

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం**

**రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం**

**నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు**

**వెలుగుమట్ బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి**




ఖమ్మం,మార్చి11 : కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు.వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదా పుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా చెప్పుకొని కొందరు మోసం చేసినట్లు ఆరోపించారు. ఇన్నాళ్లు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సదుపాయాలు కల్పించలేకపోయినట్లు తెలిపారు. కోర్టు తీర్పు మేరకే ఇక్కడి భూముల్లో ఉన్నవారిని కలెక్టర్ ఖాళీ చేయించాల్సి వచ్చిందన్నారు. ఖాళీ చేయించే సమయంలో పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడొద్దని చెప్పామన్నారు. భూదాన్ భూములను ఎప్పటికైనా పేదలకే ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు. ఏ జిల్లా వారైనా సరే.. ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వెలుగుమట్లలో 412 మందికి న్యాయం చేస్తున్నామన్నారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అడిగారని వివరించారు. వెలుగుమట్ల భూముల విషయంలో కొందరు మొసలి కన్నీరు కార్చారు. పేదల పట్ల జాలి ఉంటే వారికి సాయం ఎందుకు చేయలేదు. మళ్లీ అధికారంలోకి వస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన ప్రజా ప్రభుత్వం మాది. వెలుగుమట్లలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే సదుపాయాలు పూర్తి చేస్తాం' అని పొంగులేటి అన్నారు.

## తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్

**చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫరూఖీ**

**వ్యవసాయ రంగానికి కొత్త డిస్కమ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,మార్చి11 : తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పనిచేస్తున్న టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థలకు అదనంగా కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ కొత్త సంస్థకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అనే పేరు పెట్టారు. దీనిని సాధారణంగా 'రైతు డిస్కమ్'గా కూడా పిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ఈ సంస్థను కంపెనీస్ యాక్ట్ 2013 ప్రకారం నమోదు చేయనున్నారు. హైదరాబాద్‌లోని మింట్ కంపౌండ్ ప్రాంతంలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త డిస్కమ్‌కు ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. విద్యుత్ రంగంలో ఆయనకు ఉన్న పరిపాలనా అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త సంస్థ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. 'రైతు డిస్కమ్' ప్రధానంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను చూసుకుంటుంది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ వంటి తాగునీటి పథకాల కోసం అవసరమైన విద్యుత్ సరఫరాను ఈ సంస్థ నిర్వహించనుంది. అలాగే హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఊఓచాః) అవసరాలకు కూడా విద్యుత్ అందించే బాధ్యత ఈ సంస్థపై ఉంటుంది. ఈ సంస్థ ద్వారా కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేయడం, ట్రాన్స్‌ఫార్మర్లు , విద్యుత్ లైన్‌ల నిర్వహణ వంటి పనులు చేపడతారు.

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసంపై చర్చ

**విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్**

**స్పీకర్‌ను అవమానించినా భరించారన్న రవిశంకర్ ప్రసాద్**

న్యూఢిల్లీ,మార్చి11 : పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత మాట్లాడకుండా స్పీకర్ ఓం బిర్లా అనేక సార్లు అడ్డుకున్నారని కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ చర్చ ప్రజాస్వామ్యం అన్నారు. పదే పదే స్పీకర్ ఓం బిర్లా తనను మాట్లాడకుండా అడ్డుకున్నారని.. లోక్‌సభ అనేది దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ అనగానే? బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కలుగజేసుకుని.. ఎప్పుడూ? ఎప్పుడూ? ఎప్పుడూ అని అడిగారు. ప్రధాని మోడీ, స్పీకర్ కుర్చీని విపక్ష సభ్యులు చాలాసార్లు చుట్టుముట్టారని, కాగితాలు విసిరారని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కానీ స్పీకర్ ఎప్పుడూ నవ్వుతూనే ఉన్నారని పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలనే తీర్మానంపై లోక్‌సభలో చర్చ సాగుతోంది. రవిశంకర్ ప్రసాద్ బుధవారం చర్చను ప్రారంభించారు. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల్లో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చకు రావడం ఇది రెండోసారి మాత్రమే అని అన్నారు. 'స్పీకర్ వైఖరి, అవిశ్వాసాన్ని సాధనంగా ఉపయోగించకూడదు. డాక్టర్ అంబేద్కర్‌ను ఉటంకిస్తూ స్పీకర్‌కు గౌరవం ఉందని.. సభకు జవాబుదారీగా ఉంటారు. ఈ సభ అనేక ఒడిదుడుకులను చూసింది. ప్రతిసారీ పార్లమెంటు కొత్త ఎత్తులకు చేరుకుంది. ఈ సభలోనే 11 మంది ఎంపీలు బహిష్కరించబడ్డారు. అత్యవసర పరిస్థితి విధించబడిన బాధాకరమైన క్షణం కూడా ఉంది. ఈ సభ తన ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని ఆరు సంవత్సరాలకు పొడిగించింది. నిన్న అక్కడి నుంచే హక్కుల గురించి చాలా చర్చ జరిగింది. వాజ్‌పేయి, అద్వానీ, మధు దండవతే లేదా చంద్రశేఖర్ అందరూ జైలులో ఉన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను వ్యతిరేకించి వాటిని అధిగమించిన ధైర్యవంతుడైన న్యాయమూర్తి హెచ్ ఆర్ ఖన్నా ఉన్నాడని వారు చాలా బాధపడ్డారు. జయప్రకాష్ నారాయణ్ మూత్రపిండాల వైఫల్యంతో ముంబైలోని జాస్లోక్ ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు సూర్యరశ్మి చేయాలని సూచించారు. దీని కోసం ఆయన హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాతే ఆయనను గంటసేపు ఎండలో కూర్చోవడానికి అనుమతించారని రవిశంకర్ ప్రసాద్ గుర్తుచేశారు.

## టీస్టాల్ తొలగింపుతో రోడ్డున పడ్డ కుటుంబం

జనగామ,మార్చి11 : జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివాదాస్పద నిర్ణయంతో ఓ నిరుపేద దళిత కుటుంబం రోడ్డున పడింది. వివరాల్లోకి వెళ్తే..ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన వనిత టీ స్టాల్,(÷ఎజీనితిబితజీ బి।జీ బబిజ్జీ÷) మిల్క్ పార్లర్‌ను జిల్లా కలెక్టరేట్ ఎదురుగా పూర్వ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. కాగా, దీనిని తొలగించాలంటూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు జారీ చేయడంతో వనిత టీ స్టాల్‌ను మున్సిపల్ అధికారులు తొలగించారు.

# ఎల్‌బీ స్టేడియంలో 15న రంజాన్ ఇఫ్తార్ విందు

**దావత్-ఎ-ఇఫ్తార్ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం**

**రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్**



హైదరాబాద్,మార్చి11 : రంజాన్ ఇఫ్తార్ ఏర్పాట్లను వేగవంతంగా చేపట్టి నిర్దేశించిన సమయానికి అందించాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అధికారులను ఆదేశించారు రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈ నెల 15న ఎల్‌బీ స్టేడియంలో దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిలతో కలిసి మంత్రి వివిధ శాఖల అధికారులతో ఎల్‌బీ స్టేడియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది తన మొదటి రంజాన్ దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమమని, దీనిని ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సహకారం, సమన్వయంతో కలసి పని చేయాలని సూచించారు. కార్యక్రమానికి భద్రతా ఏర్పాట్లు, ఆహార భద్రతా ప్రమాణాలు, సరిపడా ఆహార సరఫరా, తగిన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి, ఇతర ప్రముఖులతో కలసి మంత్రి శాఖల వారిగా చేపట్టబోయే ఏర్పాట్లపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశర చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కమిషన్ చైర్మన్లు, సభ్యులు మరియు మతపెద్దలు ఈ వేడుకలకు హాజరుకానున్నారని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఇఫ్తార్ కు సుమారు పదివేల మంది పాల్గొనే అవకాశం ఉందని ఆ దిశగా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యంగా ప్రోటోకాల్ తప్పక పాటించాలని సూచించారు. గత క్రిస్మస్ డిన్నర్ సందర్భంగా ఎల్బీ స్టేడియంలో వివిధ శాఖలు సమన్వయంతో చేసిన సమర్థవంతమైన ఏర్పాట్లకు మంత్రి అభినందనలు తెలియజేస్తూ, అదే ఉత్సాహంతో పని చేయాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లను మరింత మెరుగ్గా ఉండేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, పార్కింగ్ సౌకర్యం, ట్రాఫిక్ మళ్లింపు చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ స్టేజి, గ్యాలరీలు, బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇఫ్తార్ వేడుకలకు వచ్చేవారికి ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నం కాకుండా సరిపడా ఆహార కౌంటర్లు, తగిన సంఖ్యలో సర్వర్లు, త్రాగునీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . అలాగే నాణ్యత ప్రమాణాలతో ఆహార పదార్థాలు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగా ఆహార భద్రత పరీక్షలు చేపట్టాలని అలాగే వంటలు చేసే ప్రాంతంలో పరిశుభ్రత కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇఫ్తార్ సందర్భంగా ముందుగా ఎల్బీ స్టేడియం మొత్తం ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టే విధంగా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు ఉండేలా చూడాలని అలాగే సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ని కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో డయాస్ ను పూల అలంకరణతో చేపట్టి , మొక్కలు, కుండీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మెడికల్ శిబిరాలు ఏర్పాటుతో పాటు వైద్యులు, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక శాఖ వంట, క్యాటరింగ్ ప్రాంతాల వద్ద ప్రత్యేకంగ్గా÷ర్ టెండర్లు , సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. సమాచార శాఖ ద్వారా ఎల్ఈడి స్క్రీన్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయడంతో పాటు కార్యక్రమానికి ప్రత్యక్ష ప్రసారం నిర్వహించాలని సూచించారు. సమావేశంలో హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, మైనార్టీస్ ్÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, ప్రొఫెసర్ ఎస్.ఏ. షుకూర్, అదనపు పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, ఖైరతాబాద్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శిల్పావల్లి, జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక అలా, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జితేందర్ రెడ్డి, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జి.వి. నారాయణరావు, సమాచార శాఖ అదనపు సంచాలకులు జగన్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ రాధాకృష్ణ, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ రాములు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్ బాబు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, ÷రిళిలీస్, జీహెచ్ఎంసీ, మైనార్టీ శాఖ, ఆర్ అండ్ బి, వాటర్ సప్లై, విద్యుత్, అగ్నిమాపక, ఉద్యాన, వైద్య , సమాచార శాఖ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం,మార్చి11 : ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధి నకిరిపేట పరిధిలోని దోమలవాగుకు సీతారామ ప్రాజెక్టు నీటిని ప్రత్యేక పూజలు నిర్వహించి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నకిరిపేట పరిధిలోని దోమలవాగు ఈ ప్రాంత రైతులకు జీవనాధారంగా ఉందని, దోమలవాగుకు రూ.186 కోట్లు వెచ్చించి త్వరలో మినీ రిజర్వాయర్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం దోమలవాగు పరిధిలో 600 నుండి 800 ఎకరాలకు సాగునీరు అందుతుండటంతో రైతులు పంటలు ఎండిపోకుండా కాపాడుకున్న ట్లయిందన్నారు. దోమలవాగు మినీ రిజర్వాయర్ అయితే 2 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రెండు పంటలకు డోకా ఉండదన్నారు. సాగునీరు సకాలంలో అందితే వరిసాగుతో పాటు ఆకుకూరలు, కూరగాయల సాగు కూడా చేపట్టవచ్చని తెలిపారు. అనంతరం నకిరిపేటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర విషయాలపై ఆరా తీశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, వారికి నాణ్యమైన విద్య, భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జమలారెడ్డి, సీతారామ ప్రాజెక్టు ఈఈ తెల్లం వెంకటేశ్వరరావు, ఏఈ గణేశిషానాయక్, నకిరిపేట సర్పంచ్ సర్పా నాగమణి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, ఇంగువ రమేష్, బాదం రమేష్రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

**ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్‌పై బండి సంజయ్**

హైదరాబాద్,మార్చి11 : కడియం శ్రీహరి, దానం నాగేందర్ లపై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ డిస్మిస్ చేయడం దారుణమని కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో.. శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంత కంటే పాపమని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినప్పటికీ అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. గాంధీభవన్‌లో సంసారం చేస్తూ.. కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటు అని బండి సంజయ్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించింది నిజం కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోయేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని బండి సంజయ్ అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కాంగ్రెస్ ఆఫీసులో బంధించాలని చూస్తున్నారని ఆరోపించారు. శాసనసభ స్పీకర్? స్వతంత్య్రంగా వ్యవహరించాలే తప్ప డూప్లికేట్ గాంధీ కుటుంబానికి తాబేదారులా వ్యవహరించకూడదని సూచించారు. ప్రజాస్వామ్యవాదులారా నోరు విప్పండి అని పిలుపునిచ్చారు. పూర్తిగా గాడి తప్పిన శాసన వ్యవస్థను దారిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజలదే అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తే తప్ప తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేమని బండి సంజయ్ స్పష్టం చేశారు. స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తామని తెలిపారు. న్యాయ వ్యవస్థపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని తెలిపారు. బెంగాల్‌లో అనర్హత పిటిషన్ పై స్పీకర్ ఇదే తరహా తీర్పు ఇస్తే హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో కొట్టేసిందని గుర్తుచేశారు. తెలంగాణలోనూ ఫిరాయింపులపై చెంప చెళ్లుమనేలా న్యాయ వ్యవస్థ తీర్పు ఇస్తుందనే నమ్మకం ఉందని వ్యాఖ్యానించారు.

## హాస్టళ్లపై గ్యాస్ సరఫరా ఎఫెక్ట్

**తగ్గిన ఫుడ్ ఐటమ్స్ సరఫరా**

హైదరాబాద్,మార్చి11 : మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం హైదరాబాద్‌లోని హాస్టల్స్‌పై పడింది. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య గ్యాస్ సంక్షోభం వాటిల్లిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుత హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా తగ్గింది. ఐటీ కారిడార్‌లో గ్యాస్ సరఫరా తగ్గడంతో ఫుడ్ ఐటమ్స్ తగ్గించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలవడంతో హాస్టల్ యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయి.. ఈ అంశంపై హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిందని.. కావల్సినంత గ్యాస్ సరఫరా లేదన్నారు.. ప్రస్తుతం నగరంలో పదకొండు వేల హాస్టల్స్ ఉన్నాయని.. లక్షల మంది హాస్టల్స్‌లో ఉన్నారన్నారు.. ఎడ్యుకేషన్.. హాస్పిటల్‌కు సంబంధించిన హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా చేస్తున్నారని చెప్పారు.. 'కమర్షియల్ గ్యాస్ ఇవ్వకుంటే.. డొమెస్టిక్ గ్యాస్ రోజుకి ఒకటైన ఇవ్వాలని కోరారు.. అధికారులతో మాట్లాడాం.. రెస్పాన్స్ లేదు.. గ్యాస్ ఎక్కువగా కన్సంప్షన్ అయ్యే ఫుడ్ ఐటమ్స్ తగ్గిస్తున్నాం.. చపాతి దోశ వంటి ఐటమ్స్ తగ్గిస్తామని చెప్పాం.. హాస్టల్స్ మూసేసే పరిస్థితి రాదని అనుకుంటున్నాం..' అని హాస్టల్ యాజమాన్యాలు వెల్లడించాయి.

# సంపాదకీయం

## జల్‌జీవన్‌తో శాశ్వత నీటి సమస్య పరిష్కారం అయ్యేనా ?

ఏటా వరదలు, నీటి కరువు సాధారణం అయ్యింది. వర్షాకాలంలో వరదలు ముంచెత్తితే..ఎండాకాలంలో మంచినీటి కటకటలు తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కరానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమస్యపై స్పష్టమైన అవగాహన కలగడం లేదు. మనకు ఎన్నో జీవనదులు, సహజసిద్ధ వనరులు ఉన్నా, వాటిని వినియోగించడం ఎలా అన్న ఆలోచన చేయడం లేదు. ఎండాకాలం రాగానే తాత్కాలిక పథకాలతో మంచినీటి సమస్యను గట్టెక్కిస్తున్నారు. ఇకపోతే కేంద్రం జల్‌జీవన్ మిషన్ కింద లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నా..శాశ్వత పరిష్కారం చూపడం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందించే జల్ జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని కేంద్ర ప్రభుత్వం 2028 డిసెంబరు వరకు పొడిగించింది. 2019-2024 వరకే పరిమితమైన ఈ పథకం చాలా రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలుకాని విషయాన్ని ప్రభుత్వం పరిగణనలో తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దీనిపై నిర్ణయం తీసుకుంది. ఈ పథకం మొత్తం కేటాయింపులను రూ.8.69 లక్షల కోట్లకు పెంచింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన రూ.2.08 లక్షల కోట్ల నుంచి రూ.3.59 లక్షల కోట్లకు పెంచాలని నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రాలకు రూ.1.51 లక్షల కోట్ల అదనపు ప్రయోజనం కలగనుంది. పథకం అమలును పర్యవేక్షించేందుకు జాతీయస్థాయిలో సుజలం భారత్ పేరుతో ఒక డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను అమల్లోకి తేనుంది. దీనికింద ప్రతి పల్లెను ఒక సుజల గ్రామంగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు పూర్తయినట్లు గ్రామపంచాయతీలు ధ్రువీకరించి, ప్రతి ఇంటికీ కొళాయి నీరు అందించేందుకు సిద్ధమైనట్లు ప్రకటించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే పథకం నిర్వహణకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తాయి. పథకాన్ని ప్రజలు సొంతం చేసుకొని సామాజికంగా, ఉమ్మడిగా నిర్వహించేలా ప్రోత్సహించేందుకు ఏటా 'జల్ ఉత్సవ్' కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని గ్రామాలనూ 'హర్‌ఘర్ జల్' గ్రామాలుగా తయారు చేస్తామని ప్రకటించారు. అయితే ఈ పథకానికి అవసరమైన నీటి వనరులను సమకూర్చడంలో మాత్రం రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. జల్‌జీవన్ పథకం అమల్లో ఉన్నా గ్రామాల్లో మంచినీటి సమస్యలు తీరడం లేదు. కారణం నీటి వనరులను వినియోగించక పోవడమే. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణ మైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యంతో పాటు ప్రకృతి సహాయనిరాకరణ కూడా తోడుకావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు. ప్రజల్లో అవ గాహనలోపం కారణంగా భూగర్భజలాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి నుంచే పటిష్టమైన ప్రణాళికతో యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారం అదుపు లేకుండాపోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకేకాక, మండల కేంద్రాలకు, గ్రామాలకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా మంచినీటి పేరుతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నాఅడిగేవారు, అడ్డగించేవారు లేకుండా పోతున్నారు. కలుషితనీరు అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. పాలకులు మంచినీటి విషయంలో ప్రత్యేక చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది. భూగర్భజలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏ మాత్రం క్షేమంకాదు. ఇకపోతే లక్షలాది ఎకరాలకు సరి పోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా సముద్రంపాలవుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించ లేని అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాం.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. పెడుతున్నా రు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏ మేరకు క్షేత్ర స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్యతీవ్రంగా ఉంటుంది. ఈసారి వేసవిలో నీటికొరత తీవ్రంగా ఉండే అవకాశాలు న్నట్లు భూగర్భశాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. బోరు బావుల వినియోగం దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపో తున్నది. విద్యుత్ డిమాండ్ తోపాటు నీటి వృధా కూడా పెరుగు తున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశం లోని అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నానాటికీ బోరుబావుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తున్నది. భూగర్భ జలాల వినియోగం మూడింతలు పెరగడం వల్ల భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజ స్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని గతంలోనే కేంద్రం అంగీకరించింది. రాబోయే వేసవిలో మంచినీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# యుద్ధం నేర్పుతున్న ఆర్థిక పాఠాలు



ప్రపంచీకరణ యుగంలో ఒక మూలలో పేలే తుపాకీ శబ్దం, మరో మూలలోని సాధారణ మనిషి జీవితాన్ని కుంగిపోయేలా చేస్తుంది. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ఇలాంటి పరిస్థితినే సృష్టిస్తున్నాయి. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న భారతదేశంలోని ప్రతి ఇంటి వంటగదిలో ఈ యుద్ధ గర్జన వినిపిస్తున్నట్టుగానే, చమురు ధరలు పెరిగి, కూరగాయలు, ధాన్యాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు అన్నీ ఖరీదవుతున్నాయి. గ్లోబల్ ఆర్థిక వ్యవస్థ గొలుసులా అనుసంధానమై ఉన్నందున, దాని తీవ్ర ప్రభావం భారతీయ సామాన్య ప్రజల జీవన వ్యయంపై పడుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఉద్రిక్తతలు భారత ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి ప్రమాదాలు తీసుకురావచ్చు? ప్రభుత్వం, ప్రజలు ఎలాంటి చర్యలు తీసుకోవాలి? ఇవి చర్చించాల్సిన అత్యవసర అంశాలు. పశ్చిమాసియా ప్రపంచ చమురు సరఫరాలో కీలక పాత్ర పోషిస్తోంది. హోర్ముజ్ జలసంధి వంటి మార్గాల ద్వారా ప్రతి రోజూ లక్షల కోట్ల డాలర్ల విలువైన క్రూడ్ ఆయిల్ ప్రపంచ మార్కెట్‌కు సరఫరా అవుతుంది. ఫలితంగా అంతర్జాతీయ చమురు ధరలు ఒక్కసారిగా పెరుగుతాయి. భారతదేశం తన ఇంధన అవసరాల్లో 80 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతుంది. కాబట్టి, క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగితే పెట్రోల్, డీజిల్ ధరలు తప్పకుండా పెరుగుతాయి. ఇటీవలి రోజుల్లోనే ఇరాన్-ఇజ్రాయెల్ టెన్షన్‌లు పెరిగిన తర్వాత, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు 10 డాలర్లు పైబడి పెరిగాయి. ఇది భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) అంచనాల ప్రకారం, దేశ ద్రవ్యోల్బణాన్ని 0.5-1 శాతం వరకు పెంచే అవకాశం ఉంది. ఇంధన ధరల పెరుగుదల అంటే కేవలం వాహనదారుల సమస్య మాత్రమే కాదు; అది మొత్తం ఆర్థిక వ్యవస్థను కదిలిస్తుంది. రవాణా ఖర్చులు పెరిగితే, రైతు పొలంలో పండిన కూరగాయలు, పప్పులు, ధాన్యాలు నగర మార్కెట్లకు చేరే దాకా ప్రతి దశలో వ్యయం పెరుగుతుంది. ఉదాహరణకు, రవాణా ఖర్చు పెరగడంతో కిలో టమాటా 20 -30 రూపాయలు ఎక్కువగా పలికే అవకాశం ఉంది. ఇది మధ్య, దిగువ తరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మరోవైపు, ఎర్రసముద్రం మార్గంలోని ఉద్రిక్తతలు ప్రపంచ వాణిజ్యాన్ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. భారతదేశం నుంచి యూరప్‌కు వెళ్లే 40% సరుకులు ఈమార్గం ద్వారానే ప్రయాణిస్తాయి. హౌతీ తిరుగుబాటుదారుల దాడులు పెరిగితే, నౌకలు ఆఫ్రికా చుట్టూ పొడవైన మార్గాలు ఎంచుకోవాల్సి వస్తుంది. ఫలితంగా, రవాణా సమయం 10-15 రోజులు పెరిగి, ఖర్చులు 20-30 శాతం పెరుగుతాయి. బీమా ప్రీమియంలు కూడా డబుల్ అవుతాయి. ప్రపంచ బ్యాంక్ అధ్యయనం ప్రకారం, ఈ మార్గం పూర్తిగా మూసివేయబడితే, దిగుమతి వస్తువుల ధరలు 5-10 శాతం పెరిగే అవకాశం ఉంది. భారతదేశంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, యంత్రాలు, మొబైల్ ఫోన్లు అన్నీ చైనా, యూరప్ నుంచి దిగుమతి చేసుకుంటాం. ఇటీవలి నెలల్లో ఎర్ర సముద్రంలో దాడులు పెరిగిన తర్వాత, ఓడ ఖర్చులు 40% పెరిగాయి, ఇది భారత ఎగుమతులపై కూడా ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరం. చమురు దిగుమతులకు ప్రత్యామ్నాయ దేశాలైన రష్యా, అమెరికా, ఆస్ట్రేలియాతో ఒప్పందాలు పెంచడం, వ్యూహాత్మక చమురు నిల్వలు (90 రోజుల అవసరం) సమర్థంగా వాడడం వంటివి ధరలను కొంత నియంత్రించగలవు. తాత్కాలికంగా పెట్రోల్, డీజిల్‌పై పన్ను సడలింపులు ఇవ్వడం, రవాణా రంగానికి సబ్సిడీలు ప్రకటించడం ఉపయోగకరం. దీర్ఘకాలికంగా, పునరుత్పాదక ఇంధనాలపై పెట్టుబడులు పెంచడం – సోలార్, విండ్ ఎనర్జీలో 50 జిడబ్లు లక్ష్యం వేసుకోవడం – దిగుమతి ఆధారాలను తగ్గిస్తుంది. ఈ సంక్షోభం మనకు ఒక పాఠం. యుద్ధం ఎక్కడ జరిగినా, దాని బాధను భరించేది సామాన్య ప్రజలే. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గాలంటే అంతర్జాతీయ సంభాషణలు, దౌత్య పరిష్కారాలు అవసరం. భారతదేశం వంటి దేశాలు యుఎన్, జి20 వేదికలపై శాంతి ప్రయత్నాల్లో ముందుండాలి. పశ్చిమాసియాలో శాంతి నెలకొంటేనే, భారతీయ వంటగదుల్లో నిశ్చింతం తిరిగి వస్తుంది. ఇది కేవలం ఆర్థిక అంశం కాదు, మానవతా విలువల సమస్య.

## కేంద్రమాజీమంత్రి కావూరి మృతి

### అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణం

### కావూరి మృతిపై చంద్రబాబు తదితరుల సంతాపం

హైదరాబాద్,మార్చి11 : తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఎంపిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. మన్మోమన్ కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నేత కావూరి సాంబశివరావు అనారోగ్యంతో కన్నుమూశారని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా వారు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. రాజకీయంలో వారికున్న సుదీర్ఘ అనుభవంతో.. ప్రజాసమస్యలపై పార్లమెంటు లోపలా, బయటా తన గళాన్ని వినిపించారని ప్రశంసించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల మంత్రి నారా లోకేశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసి రాష్ట్ర ప్రగతి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తన నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు.

## అంబేడ్కర్ రాజ్యాంగం కాదు.. కాంగ్రెస్ రాజ్యాంగం

### స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్,మార్చి11 : పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టివేయడంపై బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది అంబేద్కర్ రాజ్యాంగం కాదు.. కాంగ్రెస్ రాజ్యాంగమని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ద్వంద్వ నీతికి స్పీకర్ తీర్పు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును కాలరాసి కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ టికెట్ మీద ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్, కూతుర్ని కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయించి, కండువా వేసుకుని తిరిగి చేతి గుర్తుకు ఓటేయమని కోరిన కడియం శ్రీహరికి క్లీన్‌చిట్ ఇవ్వడం కాంగ్రెస్ మార్క్ రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. నిత్యం రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలును గాలికి వదిలేయడమే కాదు.. రాజ్యాంగాన్ని కూడా గాలికి వదిలేశాడని నిరంజన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ నిధుల దోపిడీకి ఇక్కడ అధికారాన్ని అడ్డుపెట్టుకున్నారు అనడానికి ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని అన్నారు. అందుకే ఇక్కడి పరిణామాలపై, ఇక్కడి ప్రభుత్వ అరాచకాలపై కాంగ్రెస్ అధిష్ఠానం నోరెత్తడం లేదని విమర్శించారు.

## విరిగిన విమాన ల్యాండింగ్ గేర్

### రన్‌వేపై థాయి విమానానికి తప్పిన ముప్పు

హైదరాబాద్,మార్చి11 : సాంకేతిక సమస్య, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తరచూ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తో సహా ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉంటే.. తాజాగా హైదరాబాద్ నుంచి బయలుదేరిన విమానంకి పెను ప్రమాదం తప్పింది.హైదరాబాద్ నుంచి థాయిలాండ్ బయల్దేరిన ఎయిరిండియా విమానానికి (బోయింగ్ 737) ప్రమాదం తప్పింది. బుధవారం పుకెట్ ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయిన వెంటనే నోస్ వీల్ (ఫ్రంట్ ల్యాండింగ్ గేర్) ఊడిపోయింది. దీంతో విమానం రన్ వే నుంచి పక్కకు జారింది. వెనుక టైర్ కూడా పేలిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానం తక్కువ వేగంతో ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ విమానంలో ఉన్న 133 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.


## 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టిటిడి

తిరుమల,మార్చి11 : తిరుమల శ్రీ



వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది ఉత్సవాలకు ముందు మంగళవారం కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆపవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరని టిటిడి తెలిపింది.



ఆధ్యాత్మికం

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

◆ ఆర్థిక ఇబ్బందులు ఉన్న నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నాం.... ◆ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ విద్యార్థుల కోసం గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు ◆ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లాలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. బుధవారం పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని రాధాకృష్ణ పంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకున్నారని మంత్రి అన్నారు. 10 శాఖల అధికారులు సమన్వయం చేసుకొని 99 రోజుల్లో ప్రజల సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని రానున్న రోజుల్లో మరో రెండు హామీలను అమలు చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి వివరించారు. విద్యార్థులకు చదువుకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా వచ్చే బడ్జెట్ లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదలకు కృషి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని మంత్రి సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని సాగునీటి సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు




గారితో కలిసి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారితో ఒక సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పాటు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపల్ చైర్మన్లు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలపై భారం

◆ తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టి పి ఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్

**భూపాలపల్లి/ కాటారం/మార్చి - 11: (ది క్రైమ్ న్యూస్):** కాటారంలో పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ వంట గ్యాస్ ధరలను చమురు మార్కెటింగ్ సంస్థలు భారీగా పెంచడం వల్ల సామాన్య ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి తీసుకుంటున్న నిర్ణయం సరైనది కాదని, గ్యాస్ ధరలు పెంచడం దారుణమని గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ పై రూ,60, కమర్షియల్ సిలిండర్ పై 115 పెంచడం ఏమాత్రం సమంజసం కాదని, ఈ పెంపుతో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర దాదాపు వెయ్యి రూపాయలకు చేరుతుందని, కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు పెరగడం అమెరికా, ఇజ్రాయిల్ దేశాలకు ఇరాన్ దేశానికి మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఫ్రూట్ ఆయిల్ ధరలు పెరిగాయని చెప్పి వంట గ్యాస్ ధరలను పెంచడం సమంజసం కాదని, అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గిన సందర్భంలో దేశంలో ధరలు తగ్గించిన ఉదాహరణలు చాలా అరుదుగా ఉన్నాయని త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగే అవకాశం ఉన్నాయని సంకేతాలు వినిపిస్తున్నాయని ధరలు ఇలా పెరుగుతూ పోతే సామాన్య ప్రజల జీవితం మరింత కష్ట మవుతుందని ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నారని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తామని చెప్పిన పాలకుల మాటలు నీటి మీద రాతలుగా మారాయని ప్రజా సంక్షేమం పై చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే చమురు సంస్థలు పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం కింద రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం అర్హులైన అందరికీ ఆ పథకాన్ని



అందించడంలో పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా వెంటనే పథకాన్ని అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని, లేకపోతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని కిరణ్ అన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ

◆ క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు ◆ భయపడితే తడబాటుకు గురవుతారు

**భూపాలపల్లి, మార్చి - 11: (ది క్రైమ్ న్యూస్):** 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌తో పాటు ఇతర రికార్డులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, రాబోయే పరీక్షలకు ఒక ప్రణాళిక ప్రకారం క్రమబద్ధంగా చదివి సిద్ధం కావాలని సూచించారు. క్రమశిక్షణతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని, ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆయన ప్రోత్సహించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు పూర్తి స్థాయిలో పరీక్షలు అంటే భయం లేకుండా అవగాహన కల్పించాలని సూచించారు. మీరు చదివిన అంశాల మీదనే పరీక్ష ఉంటుందని భయపడితే తడబాటుకు గురవుతారని ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని సూచించి ఈ సందర్భంగా విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలం సబితం గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజ నిర్వహించి, అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనె రమేష్, మాజీ సర్పంచ్ సుంక సదయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు సుద్దాల సతీష్ గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,సుద్దాల కుమార్ గౌడ్,సతీష్ గౌడ్,పోడేటి రాజు గౌడ్,ముక్కెర శంకర్ గౌడ్, మేడగోని శివయ్య గౌడ్,శ్రావణ్ గౌడ్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాటులు పూర్తి

- మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్




**రామగిరి, మార్చి 11(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయినట్లు మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ బుధవారం తెలిపారు. మొత్తం 169 విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. ఈ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఇక్కడ కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల 61 మంది విద్యార్థులు రొంపి కుంట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు 71 మంది జూలపల్లి 24 మంది విద్యార్థులు పెద్దపల్లి మండలం రంగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల 13 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్షలు వ్రాయనున్నారు. ఈ పరీక్షా కి లకు గాను ఏడు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరీక్ష కేంద్రానికి ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు ఈ ఓదలు చీఫ్ సూపర్డెంట్ గా వ్యవహరిస్తారు. అలాగే ముత్తారం మండలం పోతారం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు జక్కని శ్రీనివాస్ డిపార్ట్మెంటల్ అధికారిగా వ్యవహరించనున్నారు. ఆయా గదుల్లో విద్యార్థుల రూల్ నెంబర్లు గురువారం వేణు ఉన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విజయకుమార్ పేర్కొన్నారు.

# రంగుల జీవితాలను చీకటిమయంగా మార్చుకోవద్దు

- కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్






**రామగిరి,మార్చి 11(ది క్రైమ్ న్యూస్):-** విద్యార్థిని విద్యార్థులు రంగుల జీవితాన్ని చీకటిమయంగా మార్చుకోవద్దని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ఇల్లందుల విజయకుమార్ అధ్యక్షత వహించగా ఎస్సై కొట్టే ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చివరి మెట్టని ఇక్కడి నుండి మీరు ఉన్నత స్థాయికి వెళ్లే వారవుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ లో బుద్ధిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఒక ఐఏఎస్, ఐపీఎస్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. నేడు యువత పెడదారిన పడుతుందని చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాన్ని చీకటి మయంగా మార్చుకోవద్దని పేర్కొన్నారు. అలాగే ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్లో తమ గురి ఒకదానిపై పెట్టి విజయం సాధించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అల్లరించాయి. ఈ కార్యక్రమంలో శంకర్, గసిగంటి రమేష్, సతీష్, భరత్, రాజనర్సు, రేణుక, రజని వందన, స్రవంతి, మీనా, శ్రీనివాస్, ఈశ్వర్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మెహరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్



**రామగిరి, మార్చి 11(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు మొహమ్మద్ ఖాన్ తనయుడు ముస్లిం మైనార్టీ నాయకుడు మేహరాజ్ ఖాన్ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పూర్తిగా ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కమాన్ పూర్, గుండారం, రొంపి కుంట, మస్జిద్లలో రంజాన్ రోజా ఉన్నవారికి పూర్తి నెల, ఇఫ్తార్ కొరకు పండ్లు ఫలాలు అందజేశారు. అలాగే గుండారం ముస్లిం యువత ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మస్జిద్లో ఇఫ్తార్ భోజనం ఏర్పాటు చేశారు. దీనికిగాను మంథని తహసిల్దార్ ఆరిపోద్దిన్ తమవంతుగా సహాయం చేశారు. ఈ సందర్భంగా గుండారం మస్జిద్ యువకులు మెహరాజ్ ఖాన్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మతీన్ ఖాన్, షేర్ ఖాన్, జలీల్, సయ్యద కలీం, చోటు, జాకీర్ గౌస్, షకీల్, ఎండి సద్దాం, షోయబ్, ముజాహిద్, అబ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పంప్ ఆపరేటరులే కీలకం...వారి సేవలు అమోఘం

- ఘనంగా ఇంటర్నేషనల్ పంప్ ఆపరేటర్ డే సందర్భంగా గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ లను సన్మానించిన సర్పంచ్ పల్లె.ప్రతిమ- పీవీరావు




**రామగిరి, మార్చి 11(ది క్రైమ్ న్యూస్ ):-** రామగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంపు ఆపరేటర్లను ఘనంగా సన్మానించారు. ఇంటర్నేషనల్ పంప్ ఆపరేటర్ డే సందర్భంగా గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ కండే సంజీవ్, కొండ.శంకర్ లను సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్ లు సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, “గ్రామ ప్రజలకు తాగునీరు నిరంతరం అందేలా కష్టపడుతున్న పంప్ ఆపరేటర్ల సేవలు ఎంతో గొప్పవన్నారు. వారి శ్రమ వల్లే గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా కొనసాగుతోంది. ఇలాంటి సేవాభావం కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గ్రామానికి సేవ చేస్తున్న సిబ్బందిని ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

● 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ● ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి ● ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా బాధ్యతతో పని చేయాలి ● ప్రజా పాలన ● ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్








**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని మనమంతా విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి మండలం రంగాపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, 99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగు తుందని, సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పరిశుభ్రత గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింద న్నారు. రాజకీయ జీవితాన్ని తాను స్థానిక సంస్థ నాయకునిగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.రాబోయే వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో వివిధ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో భాగంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారు.గత పాలకులు వైఫల్యం చెందిన కారణంగా అనేక ఆశలతో ప్రజలు మనకు అవకాశం ఇచ్చారని, గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,నూతన రేషన్ కార్డులు జారీ , సన్న బియ్యం సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామన్నారు.రాబోయే బడ్జెట్లో పంచాయతీ, మున్సిపాలిటీలకు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ రంగానికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి ఎప్పుడు తీసుకుని వెళ్లిన వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా బాధ్యతతో తమ విధులు నిర్వహించాలన్నారు. 2027 లో రానున్న గోదావరి పుష్కరాలకు కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు, దేవాలయాల అభివృద్ధికి నిధులు కూడా ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి తెలిపారు. **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష:** సర్పంచ్, మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి అవసరమైన అవగాహన అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ పని తీరు లో వచ్చిన మార్పుల గురించి తెలుసుకోవాలని అన్నారు.ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని, ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. **రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ :** రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన గత 2 సంవత్సరాల కాలంలో గత పాలకులు ఖజానా ఖాళీ చేసినప్పటికీ ప్రభుత్వ సిబ్బందిని ఎక్కడ ఇబ్బంది పెట్టకుండా ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు చేస్తూ అద్భుతమైన పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు గత పాలకులు అనేక వంకలు పెట్టి కోతలు విధించే వారని ఎమ్మెల్యే విమర్శించారు. రైతు పక్షపాతిగా ప్రస్తుత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భీమా, రైతు భరోసా , సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలు అమలు చేస్తూ ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి పథకాల వల్ల పేదలు నెలకు వేల రూపాయలు ఆధా చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రజా ప్రతినిధులు చోరువ చూపాలన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని, ఎక్కడా కక్షా పూరితంగా వ్యవహరించడం లేదని, అందరిని కలుపుకొని ముందుకు పోవాలని అన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ప్రజలకు అధికంగా పనికి వచ్చే పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణ, చెట్ల పెంపకం పై కూడా స్థానిక ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు, సర్పంచులు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం

● వయో వృద్ధులు తమ ఫిర్యాదులను ముందుగా ఆర్డీఓ వద్ద నమోదు చేయాలి
● సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో సీనియర్ సిటిజన్‌ల నుండి వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని వయో వృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ ట్రిబ్యునల్‌ల ద్వారా పరిశీలించి పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయంలో 130 కేసులు నమోదు కాగా వాటిలో 121 కేసులు పరిష్కరించగా 9 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మంథని ఆర్డీఓ కార్యాలయంలో 28 కేసులు నమోదు కాగా వాటిలో 26 కేసులు పరిష్కరించగా 2 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు, అలాగే అప్పీలేట్ కేసులు 19 నమోదు కాగా అన్ని 19 కేసులు పూర్తిగా పరిష్కరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 166 కేసులకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం ప్రకారం వృద్ధుల ఫిర్యాదులను ట్రిబ్యునల్‌లో క్షుణ్ణంగా విచారించి, తల్లిదండ్రుల పోషణ బాధ్యత పూర్తిగా వారి పిల్లలదేనని స్పష్టం చేస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను పాటించని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం రోజున కొట్టె రాజయ్య, రాయమల్లు (96) ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎవరూ తనను పట్టించుకోవడం లేదని తెలియజేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. రాజయ్య పేరుపై ఉన్న భూమిని వారికే అమ్ముకునే హక్కు ఉందని, ఆ భూమి ద్వారా వచ్చే డబ్బును రాజయ్య పేరుపై బ్యాంకులో జమ చేసి భద్రపరచాలని ఆదేశించారు. అలాగే తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ పూర్తి బాధ్యత కుమారులదేనని, ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టరీత్యా శిక్షలు తప్పవని కుటుంబ సభ్యులకు హెచ్చరించారు. వయో వృద్ధులు తమ పిల్లలు సరైన విధంగా చూసుకోవడం లేదనే ఫిర్యాదులను ముందుగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వద్ద నమోదు చేయాలని, అక్కడ సమస్య పరిష్కారం కాని పక్షంలో జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. నేరుగా జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు నమోదు చేయకుండా ఈ విషయాన్ని వయో వృద్ధులు గమనించాలని తెలిపారు.

# హమాలి మహా గర్జన"ను జయప్రదం చేయాలి

● తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నేడి వెంకట్ రెడ్డి ● సిడబ్ల్యుసి గోదాం ఆవరణంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




**కరీంనగర్ ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 15న హనుమకొండలో రాష్ట్ర బాధ్యులు గుంటి సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించనున్న "హమాలి మహా గర్జన" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నేడి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని గోదాం గడ్డ సిడబ్ల్యుసి గోదాం ఆవరణలో సంఘం నాయకులతో మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్లకు, రాజకీయాలకు అతీతంగా ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ హమాలి కార్మికుల పక్షాన కార్మిక హక్కుల సాధనకై గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తూ దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు సంక్షేమం కోసం ఈ మహా గర్జన కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు అయితే ప్రభుత్వం నుంచి అందుకు తగిన నిధులు సమకూర్చినట్లయితే హమాలీల కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని,హమాలీలకు తగిన వేతనాలు, భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. హమాలి కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపడాలంటే కార్మికులందరూ ఐక్యంగా ముందుకు లేని సాగాలని సూచించారు. మార్చ్ 15వ తేదీన కరీంనగర్ జిల్లాలోని హమాలి కార్మికులు, యూనియన్ లకు, పార్టీలకు అతీతంగా హమాలీ పని చేసే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా హనుమకొండ పట్టణంలోని కాళోజి కళాక్షేత్రం హయగ్రీవ చారి గ్రౌండ్ కు తరలి వెళ్లి హమాలి మహా గర్జన కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు జంగా సంపత్ యాదవ్, కామ భూమయ్య, కొమ్ము మధుకర్, సిడబ్ల్యుసి గోదాం హమాలి అధ్యక్షులు మెతుకు మల్లేశం, కొండపల్లి సత్యనారాయణ, మల్లికార్జున్, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# బి.ఎల్.ఓల యాప్‌లో ఓటర్ల మ్యాపింగ్ తప్పనిసరి

- డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస



**రామగిరి, మార్చి 11(ది క్రైమ్ న్యూస్):-** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(ఎస్ఐఆర్) యాప్ లో ఓటర్ల మ్యాపింగ్ తప్పనిసరని రామగిరి డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో బుధవారం ఎస్ఐఆర్ యాప్ పై బిఎల్ఓ లకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. రామగిరి మండలంలో 15 గ్రామ పంచాయితీలలో 42 మంది బిఎల్ఓ లు పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. బీహార్, ఉత్తరప్రదేశ్ లో ఈ యాప్ ద్వారా ఓటర్ల మ్యాపింగ్ జరిగిందన్నారు. 2002 సంవత్సరం తరువాత ఓటర్ల లిస్ట్ లో ఉన్న వారిని గుర్తించి స్థానికంగా ఉంటే మ్యాపింగ్ చేయాలని సూచించారు. స్థానిక గ్రామాల్లో కోడళ్ళుగా వచ్చిన వారి ఓటు ఉంటే వారి తల్లితండ్రుల గ్రామంలో ఎపిక్ నెంబర్ ఉంటే చూసి మ్యాపింగ్ చేయాలన్నారు. త్వరలో ఈ యాప్ క్లోజ్ అవుతే ఇబ్బందులు ఏర్పడుతాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని బిఎల్ఓ లు త్వరగతిన మ్యాపింగ్ చేయాలనీ ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జీపీవో పెరుక వెంకటేశ్వర్లు, రికార్డ్ అసిస్టెంట్ వరలక్ష్మి, బిఎల్ఓ లు కొండపర్తి శ్రీనివాస్, గడ్డం సునీత, పంజా శాంత, అంగురి విజయలక్ష్మి, మేడ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- శ్రీ కట్ట మైసమ్మ ఆలయం చుట్టూ స్టీల్ రైలింగ్ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మల్లన్న



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణానికి చెందిన, బాకం ఓం ప్రకాష్,- సుమలత దంపతులు సుమారు,?.70/-000. వేల రూపాయలతో, పెద్దపల్లి పట్టణంలోని, మినీ ట్యాంక్ బండ్, చివరలోనున్న, శ్రీ కట్ట మైసమ్మ ఆలయం చుట్టూ, స్టీల్ రైలింగ్ పనులు బుధవారం పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్. నూగిళ్ల మల్లయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ తల్లి శుభాశీస్సులు బాకం ఓం ప్రకాష్ - సుమలత దంపతులకు, ఎల్లవేళలా ఉండాలని, కోరుకుంటూ, ఆలయం చుట్టూ స్టీల్ రైలింగ్ చేయడం శుభదాయకమని, వారిపై అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని పెద్దపల్లి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంతో గడపాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కౌన్సిలర్లు, దొడ్డుపల్లి జగదీష్, మంతెన నర్సింగ్, కమల్, నల్లల సురేష్, మాజీ కౌన్సిలర్, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి రామ్మూర్తి, బాకం వర్షిని, ఆలయ కమిటీ నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, గండు రంగయ్య, మరియు బొడ్డుపల్లి నవీన్, బొడ్డుపల్లి అశోక్, ముక్కెర రాజేశం, బొడ్డుపల్లి సంపత్, మోహన్, ఎలా పోతారం మొగిలి, మంద భాస్కర్, తిర్రి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి యాదవ్, రాచమల్ల సతీష్, అంజయ్య, నరసయ్య, గుడి కందుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# "మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ఎంబీ గార్డెన్ వేదికగా బుధవారం సాయంత్రం మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ శ్రీమతి దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై,ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.సాయంత్రం వేళ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలను విరమించగా,వారికి ఆమె స్వయంగా పండ్లను, పానీయాలను వడ్డించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దాసరి ఉష ప్రసంగిస్తూ పవిత్ర రంజాన్ మాసం కేవలం ఉపవాస దీక్షలకే పరిమితం కాదని,ఇది మానవత్వానికి, క్రమశిక్షణకు మరియు తోటివారికి సహాయం చేసే దానగుణానికి ప్రతీక అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన భారతీయ సంస్కృతిలోని గొప్పతనమని, ఈ ఇఫ్తార్ విందు గంగా-జమునా తెహజీబ్ ను ప్రతిబింబిస్తోందని ఆమె పేర్కొన్నారు. మైనార్టీ యువత సమాజ సేవలో ముందుండాలని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఐక్యతను చాటడం అభినందనీయమని ఆమె యువతను ఉత్సాహపరిచారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అల్లాహ్ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యూత్ ప్రతినిధులు ఎండి మొహిద్, సయ్యద్ మసీద్ మాలిక్, బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్,బీసీ జేఏసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధి అలువాల రాజేందర్, బీసీ జేఏసీ యాదవ సంఘం జిల్లా కన్వీనర్ సలేంద్ర కొమురయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, బొల్లం భూమేష్, కూకట్ల నవీన్ కుమార్, శ్రావణ్, భూమయ్య, వివిధ సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలి

**● వివిధ ప్రభుత్వ పథకాల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి ● ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం రంగపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు జూన్ 12 వరకు జరిగే 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటూ క్షేత్రస్థాయి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించే దిశగా కృషి చేయాలని , ప్రజాప్రతినిధులు అధికారుల తో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. మార్చి 15 లోపు వివిధ శాఖలలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న ఫైల్స్ పరిష్కారం కోసం చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో దాదాపు 6 లక్షల 80 వేల జనాభాకు రేషన్ బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తుందని, అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగిస్తున్నామని, మీ -సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని, ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఇండ్ల పై సోలార్ ప్యానల్స్ ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ప్రజా ప్రతినిధులు దీనిపై అవగాహన పెంచుకొని గ్రామ, పట్టణ స్థాయిలో దీనిని అమలు చేసేందుకు ప్రజలు ముందుకు వచ్చేలా ప్రచారం చేయాలని ఆయన కోరారు.ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం తగ్గుతుందని, మోతాదుకు మించి ఎరువులు వాడకుండా తగ్గించేందుకు, ఎరువుల సరఫరా క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం యూరియా సరఫరా కోసం యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు అవసరాలను మనం గుర్తించి దాని దిశగా కృషి చేయాలన్నారు.ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ప్రభుత్వం 4 సంవత్సరాల వ్యవధిలో దాదాపు ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, అంతర్ పంటలతో కూడా రైతులకు ఆదాయం వస్తుందని, తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు.రాబోయే రబీ సీజన్ లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో ఏర్పాట్లు చేస్తున్నామని, తేమ శాతం, నాణ్యతతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తే ఆ రోజే కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయనున్నట్లు తెలిపారు. ప్యాక్స్ ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, గోదాములు నిర్మిస్తున్నామని తెలిపారు. సుల్తానాబాద్ లో ఖేలో ఇండియా సెంటర్ నడుస్తుందని, జాతీయ అంతర్జాతీయ క్రీడ పోటీలలో ఎంపికై పాల్గొనేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రీడాకారులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వం తరఫున సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో ఎక్కడైనా అసైన్డ్ భూములలో విద్యుత్ మోటారు,కనెక్షన్ లేని ఎస్సి ఎస్టీ రైతులు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వివిధ పథకాల క్రింద మంజూరు చేయగలుగుతామన్నారు. ప్రభుత్వ పరిధిలోని ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రజలు ఈ సేవలు మెరుగ్గా వినియోగించుకునేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. 14 నుంచి 15 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సినేషన్ వేయడం వల్ల గర్భాశయం ద్వారా వచ్చే క్యాన్సర్ నివారించవచ్చని, బాలిక తల్లిదండ్రులకు అవగాహన కల్పించి టీకా వేయించుకునేలా చూడాలని కలెక్టర్ కోరారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్ట్ డాక్టర్లను షెడ్యూల్ ప్రకారం పంపి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.అడ్వాన్స్డ్ ట్రేడ్ సెంటర్ లలో ఆధునిక కోర్సులు ప్రవేశ పెట్టి విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వెంటనే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని , టాటా సంస్థ వారి సహకారంతో ఈ సెంటర్లో నిర్వహిస్తున్నామని, మంథనిలో మరో ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కెరియర్ ఆప్షన్ క్రింద మన యువత ఏ.టీ.సీ సెంటర్లను సందర్శించేలా చూడాలన్నారు.అనంతరం టీజి ఐపాస్, టీ-ప్రైడ్, టీ- ఐడియా, పీఎం ఉపాధి కల్పన పథకం, డీఈఈటీ వంటి వివిధ ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకలు

**● జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ● ముస్లిం సోదరులందరికీ రంజాన్ పవిత్ర మాస శుభాకాంక్షలు ● జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్**

**జమ్మికుంట మార్చి 11 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో ముస్లిం పాత్రికేయులకు అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్, పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్, హాజరై వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. రంజాన్ మాసంలో సూర్యాస్తమయం తర్వాత ముస్లింలు తమ రోజా (ఉపవాసం) విరమించే భోజనాన్ని "ఇఫ్తార్" అని పోస్తారు ఇది రోజంతా ఆకలి, దప్పులతో గడిపిన తర్వాత తీసుకునే ప్రధాన ఆహారం సాధారణంగా ఖర్జూరాలు, నీటితో ఉపవాసం మొదలుపెట్టి, కుటుంబం, బంధు మిత్రులతో కలిసి ఇఫ్తార్‌ను ఆనందంగా జరుపుకుంటారు. ఈ రంజన్ మాసం మొత్తం రోజా ఉండే ముస్లిం సోదర, సోదరీమణులను ఆ అల్లా చల్లగా చూడాలని, జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా కార్యదర్శి కుడతాడి బాపూరావు, జిల్లా నాయకులు ఖాజా ఖాన్ హుజరాబాద్ నియోజకవర్గం కార్యదర్శులు, ఏబూసి సంపత్, భూపతి సంతోష్, ఆరికెల్ల భానుచందర్, దొడ్డె రాజేంద్రప్రసాద్, కందుకూరి రాజు, బడుగు రవికుమార్, ఎమ్ ఏ రషీద్, రచ్చ రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక పవిత్రమైన రంజాన్

**● మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్**

**రామగిరి, మార్చి 11(ది క్రైమ్ న్యూస్):-** మతసామరస్యానికి ప్రతీక పవిత్రమైన రంజాన్ పండుగ అని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు పాల్గొన్నారు. ముందస్తుగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ముస్లిం మత పెద్దలకు చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ వేణు, మున్సిపల్ పాలకవర్గం ముస్లిం మత పెద్దల చేత ఉపవాస దీక్షలను విరమింప చేశారు. అనంతరం చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.... మతసామరస్యానికి ప్రత్యేక పవిత్రమైన రంజాన్ పండుగని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మున్సిపల్ లో మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ముస్లిం సోదరులు పండుగ జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ వేణు మాట్లాడుతూ... ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, మంథని తహసిల్దార్ అరిపుద్దిన్, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, తెలంగాణ విద్యుత్ కేంద్రం మండల కమిటీ సభ్యులు, న్యాయవాది శశిభూషణ్ కాచే, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పనకంటి చంద్రశేఖర్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, మైనార్టీ నాయకులు అజీమ్ ఖాన్, జమీల్ అహ్మద్, ఏజాజ్, ఖాజా మొయినద్దీన్, మైనార్టీ మహిళ నాయకురాలు ఆయేషా, మెప్మ సీఈఓ లావణ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేల్లి కిరణ్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## దివ్యాంగులను, సకలాంగులు పెళ్లి చేసుకుని ఉన్నట్లయితే ప్రభుత్వ ప్రోత్సాహకం 2 లక్షలు

**భూపాలపల్లి, మార్చి -11:(ది క్రైమ్ న్యూస్):** దివ్యాంగులను సకలంగులు పెళ్లి చేసుకుని ఉన్నట్లయితే మరియు దివ్యాంగులను దివ్యాంగులు కూడా పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం రెండు లక్షల రూపాయల ప్రోత్సహకం ఇచ్చుటకు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా సంక్షేమ అధికారి మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారు తెలియజేశారు. కావున తేదీ 12/3/2026 నుండి 19/3/2026 వరకు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని ఫారంను సంబంధిత కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**తిమ్మాపూర్, మార్చి11(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ శివారులోని కెనాల్ కాలువలో బుధవారం అదే గ్రామానికి చెందిన బనుక చందు(30) అనే యువకుడి మృతిదేహం లభ్యమైంది. బ్రతుకుదెరువు కోసం గత 12 ఏండ్లుగా దుబాయ్ వెళ్ళు చందు ఇటీవలే గ్రామానికి వచ్చాడు. రోజులాగే బుదవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్ళిన చందు మధ్యాహ్నమైన ఇంటికి రాకపోగా ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో కంగారు పడ్డ తల్లిదండ్రులు చందుకోసం చిన్న కుమారుడి స్నేహితులైన కోట శ్రీనివాస్,పున్న శివకుమార్ లతో వెతికించారు. ఇద్దరూ వెతుకుతున్న క్రమంలో గ్రామ శివారులోని కెనాల్ కాలువలో శరీరంపై గాయాలతో చందు విగత జీవిగా కనిపించగా కుటుంబీకులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే చందు మృతి చెందినట్లు వైద్యులు తెలుపగా కుమారుడి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతుడి తండ్రి బనక మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ గడ్డం సదన్ కుమార్ తెలిపారు.



## గ్రామ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం

**- వేసవిలో నీటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు**

**- ఎక్లాస్పూర్ సర్పంచ్ బొడ్డు రజిత-శ్రీనివాస్**



**రామగిరి, మార్చి 11(ది క్రైమ్ న్యూస్):-** గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా ప్రధాన లక్ష్యం అని ఎక్లాస్ పూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామపంచాయతీలోని రెండవ వార్డులో నీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని నూతన సింగల్ ఫేస్ మోటార్ వేసి నీటి సమస్యలు తీర్చారు. గ్రామంలో ఏ వార్డులో ఎవ్వరికి నీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టి నీటి సమస్యలపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సేవ చేసేందుకే తాము ఉన్నామని ఎక్కడ ఎవరికి ఇబ్బంది కలగకుండా గ్రామంలో ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుని ముందుకు సాగుతామని అన్నారు అనంతరం రెండవ వార్డ్ సభ్యురాలు తగరం రాణి మాట్లాడుతూ తమ వార్డులో నీటి ఎద్దడి ఉన్నదని చెప్పగానే వెంటనే సింగిల్ ఫేస్ మోటర్ వేసిన సర్పంచ్ రజిత శ్రీనివాస్ లకు సహకరించిన ఉప సర్పంచ్ పర్వతాలు యాదవ్, వార్డు సభ్యులు బండి లావణ్య శంకర్, గువ్వల రాజు, రాదండి దేవమ్మ రాజనర్సి, పంచిక దేవేందర్, గుడిమల్ల తిరుపతి, జంజర్ల శశికళ ప్రభు, బర్ల రజిత సురేందర్ ,గంట ప్రశాంత్ కార్యదర్శి ప్రేమలత లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంథని లక్ష్మణ్ గ్రామస్తులు బూడిద లింగయ్య, బూడిద మల్లయ్య, ఖమ్మంపల్లి గట్టయ్య, చెన్నూరి కనుకయ్య, బానయ్య, గట్టయ్య , మంథని కనకయ్య ,రమేష్ ,నిఖిల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సింగరేణి కంపెనీలో గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం బాధాకరం

**- బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్**



**రామగిరి, మార్చి 11(ది క్రైమ్ న్యూస్):-** సింగరేణి కంపెనీలో కార్మికుల హక్కుల కోసం, మెడికల్ బోర్డు కోసం కార్మిక సంఘాలన్నీ సింగరేణి యాజమాన్యానికి నిరసనగా సమ్మె చేపట్టాలని బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కంపెనీలో గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం బాధాకరం కార్మికులందరూ అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ బోర్డు కు అప్లికేషన్ పెట్టుకొని నెలలు కదుస్తున్న కూడా ఇప్పటివరకు మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం సింగరేణి యాజమాన్యం నియంత పోకడలకు నిదర్శనం కార్మిక సంఘాలన్నీ కలిసి చిన్న చిన్న సమస్యలకు పోరాటం చేయడం కాదు మెడికల్ బోర్డు కోసం సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికుల హక్కుల కోసం సమ్మె చేయాలని కోరారు. రెండు సంవత్సరాల కాలపర్మతి కారుణ్య నియామకం కోసం సింగరేణి ఏర్పాటు చేయడం సరైనది కాదు ఒక్కరోజు ఉన్నా కూడా మెడికల్ అన్ ఫిట్ అయితే కారుణ్య నియామకం ఉద్యోగం ఇవ్వాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తా ఉందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్మిక హక్కులను కాలరాస్తుంటే గుర్తింపు సంఘం ప్రాతినిధ్య సంఘాలు చోద్యం చూస్తూ ఉన్నాయని కార్మికుల మీద కపట ప్రేమలు కురిపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కార్మికులకు అనేకమైన హక్కులు సాధిస్తామని చెప్పి ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద పరిశ్రమ సింగరేణి కంపెనీ 42,000 మంది కార్మికులు చేస్తున్న కంపెనీ పట్టించుకోకపోవడం బాధాకరం ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సంఘాలు అన్నీ కలిసి మెడికల్ బోర్డు నిర్వహించేందుకు అవసరమైతే సమ్మె చేయడంలో వెనుకడుగు వెయ్యొద్దని అంటున్నాం. కేంద్ర ప్రభుత్వం బిజెపి మీద నిందలు వేసే కార్మిక సంఘాలు మరి కార్మికుల హక్కుల కోసం ఎందుకు సమ్మె చేయరు అని బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ సంఘాలను ప్రశ్నిస్తున్నామని అన్నారు.ఈ మెడికల్ బోర్డు విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అవిసె గింజలు నానబెట్టిన నీరు తాగుతున్నారా..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ ,ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం తోపాటు జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయ పడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా సహాయ పడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.



## నీళ్లను రోజూ అసలు ఎంత మోతాదులో తాగాలి..? నీళ్లను సరిగ్గా తాగితే కలిగే లాభాలు ఏమిటి..?



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు తగిన పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రాత్రి పూట తగినన్ని గంటల పాటు నిద్రించాల్సి కూడా ఉంటుంది. అయితే ఇవన్నీ కాకుండా రోజూ తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాలి. అప్పుడే జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే రోజుకు అసలు ఎన్ని నీళ్లను తాగాలి..? అనే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే ఇందుకు వైద్యులు సరైన సమాధానం చెబుతున్నారు. వారు ఏమంటున్నారంటే.. ఎవరైనా సరే తమ శరీర బరువును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో నీళ్లను తాగాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# బెల్లం తింటే మీ శరీరంలో ఏమవుతుందో తెలుసా?



మీ రోజు వారి ఆహారంలో బెల్లం చేర్చుకోవడం మంచిదని వైద్యులు అంటున్నారు. బెల్లం పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయడం, శరీరాన్ని చల్లబరచడం, డీహైడ్రేషన్‌ను నివారించడంలో సహాయపడతాయి. బెల్లం ఒక అద్భుతమైన సహజ స్వీటెనర్. దీనిని చక్కెరకు బదులుగా ఉపయోగించవచ్చు. వాటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, పొటాషియం, కాల్షియం, జింక్, ఫాస్పరస్, కాపర్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. బెల్లం తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండేందుకు, వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరిచేందుకు మంచిదని వైద్యులు చెబుతున్నారు. క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి రోజూ కాస్త బెల్లం తినటం మంచిది. ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉండే బెల్లం తినడం వల్ల ఐరన్ లోపాన్ని సరిచేసి రక్తహీనతను నివారించవచ్చు. బెల్లం తినడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అన్నవాహిక, ఊపిరితిత్తులు, పేగులను శుభ్రపరచడానికి పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బెల్లంను ఆహారంలో చేర్చుకోవడం కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లలో పొటాషియం, సోడియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో బెల్లం చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. అంతేకాదు, వేసవిలో శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల కొంతమందికి మలబద్ధకం సమస్యగా మారుతుంది. బెల్లం మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వేసవిలో తరచూగా బెల్లం కలిపిన నీటిని తాగటం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం ఒక పెద్ద గ్లాసు నీటిలో చిన్న బెల్లం ముక్కను వేసి కాస్త వేడిచేయాలి. బెల్లం కరిగిన తర్వాత, నీటిని వడకట్టాలి. నీరు చల్లారిన తర్వాత అందులో నిమ్మరసం కలుపుకుని తాగొచ్చు. ఎండలో అలసిపోయినప్పుడు ఈ నీళ్లను ఇంట్లోనే తయారు చేసుకుని తాగటం వల్ల శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది.. బెల్లంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది.

## సంపూర్ణ ఆరోగ్యానికి పాలు, నెయ్యి, వెన్న ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసా?



మనలో చాలా మంది పాల ఉత్పత్తులు తినడానికి ఇష్టపడరు. కానీ చీజ్ తో పిజ్జా తినడానికి ఇష్టపడతాడు. పిజ్జాతో చీజ్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కానీ రోజు వారీ ఆహారంలో పాలు, తక్కవ మొత్తంలో జున్ను వంటి పాల ఉత్పత్తులు తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పాలు పోషకాల గని చాలామందికి తెలుసు. ఈ సూపర్ ఫుడ్ నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది. పాలు అధిక మొత్తంలో ప్రొటీన్లు, కాల్షియం, విటమిన్ బి12, విటమిన్ డి పాలలో ఉంటాయి. ఈ పానీయంలో ఫాస్ఫేట్, పొటాషియం కూడా ఉంటాయి. టీ, కాఫీలలో పాలు కలపడడానికి బదులు.. పాలల్లో పసుపు పొడి కలుపుకుని తాగితే ప్రయోజనాలు పొందవచ్చు. తక్కువ కొవ్వు పాలు తాగేందుకు ప్రయత్నించాలి. చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు. పెరుగు క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర జోడించకూడదు. నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు. వెన్నజి వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆహారంలో పాల ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అదన ప్రయోజనాలు పాలు, పాల ఉత్పత్తులు ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి. పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

## ఏంటి షుగర్ ఉందని కొబ్బరినీళ్లు తాగడం లేదా..



ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి. లేత కొబ్బరి నీరు – అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది. లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. లేత కొబ్బరి నీరు కాలేయ ఆరోగ్యం: కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తాగడం కాలేయానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు కాలేయాన్ని రక్షిస్తాయి. కాలేయ కణాలు చనిపోకుండా నిరోధిస్తాయి. లేత కొబ్బరి నీరు నిత్య యవ్వనం: కొబ్బరి నీళ్లలో వివిధ పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలను నివారించుకోవచ్చు. అంతేకాగ మీరు నిత్యం యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. కొబ్బరి నీళ్లను తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది!.

## గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.



## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

స్పోర్ట్స్

# వరుసగా రెండు విజయాలు

## సమిష్టి కృషితో రాణించిన టీమిండియా జట్టు




ముంబై : కేవలం 2 ఏళ్ల వ్యవధిలో కప్ గెలిచిన ఆనందం అంతా ఇంతా కాదు. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, బుమ్రా, ఇషాన్ కిషన్, శివమ్ దూబె, సంజు శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, సిరాజ్‌లకు ఆ అవకాశం దక్కింది. 2024లో వెస్టిండీస్, అమెరికా వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్‌లో భాగమైన వీళ్లందరూ.. 2026లో సొంతగడ్డపై మరోసారి కప్ అందుకొని మురిసిపోయారు. దక్షిణాఫ్రికాతో ఫైనల్లో సూర్యకుమార్ అద్భుతమైన క్యాచ్‌తో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. అదే సూర్య ఇప్పుడు భారత జట్టు కెప్టెన్‌గా జట్టుకు కప్ అందించాడు. బ్యాటర్‌గా పెద్ద ప్రభావం చూపకపోయినా.. కెప్టెన్‌గా అతడి ప్రణాళికలే జట్టును విజేతగా నిలిపాయి. లీగ్ దశలో అమెరికాపై జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు 49 బంతుల్లోనే 84 పరుగులు చేసి జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఇక బుమ్రా గురించి ప్రత్యేకంగా చెప్పేది ఏముంది. 2024లో 8 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి జట్టు విజయంలో భాగమైన బుమ్రా.. ఈసారి సొంతగడ్డపై అదరగొట్టేశాడు. ఇంగ్లాండ్‌తో సెమీఫైనల్లో అతడు వేసిన స్పెల్‌ను వర్ణించేందుకు మాటల్లేవ్. ఈసారి టోర్నీలో 14 వికెట్లు పడగొట్టి ఉమ్మడి అత్యధిక వికెట్లు తీసిన వీరుడిగా నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ÷నైల్లో అద్భుతమైన బౌలింగ్‌తో అదరగొట్టాడు. ఔట్ ఆఫ్ ది బాక్స్ అనే మాటకు సంజు శాంసన్‌ను ఉదాహరణగా చెప్పొచ్చు. అసలు ఇతడు తుది జట్టులోకి రాడు అనుకుంటే.. రావడమే కాదు అద్భుతమైన ఇన్నింగ్స్‌లో అదరగొట్టాడు సంజు. ఆరంభంలో ఒకటి, రెండు అవకాశాలే దక్కినా వాటిల్లోను విఫలమైన అతడు.. కీలక సమయాల్లో ఛాన్స్‌ను 100 శాతం వాడుకున్నాడు. 2024లో భారత జట్టులో ఉన్నా తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన సంజు.. ఈసారి వెస్టిండీస్‌తో సూపర్-8 మ్యాచ్, ఇంగ్లాండ్‌తో సెమీస్, న్యూజిలాండ్‌తో ÷నైల్లో అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, శివమ్ దూబె ఆల్‌రౌండ్ ప్రదర్శనలతో సత్తా చాటారు. స్థిరంగా రాణించలేకపోయినా అవసరమైన ప్రతిసారీ వీళ్లిద్దరూ నిలబడ్డారు. దూబె మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు అండగా నిలిచాడు. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో ÷నైల్లో (26 నాటౌట్), ఇంగ్లాండ్‌తో సెమీస్‌లో (43)తో అతడు విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ÷నైల్లో భారత్ తడబడిన వేళ అతడు పవర్ హిట్టింగ్‌తో స్కోరును 250కి తీసుకెళ్లాడు. పాండ్య, అక్షర్ సరైన సమయాల్లో స్ట్రైక్ చేస్తూ వికెట్లు తీశారు. మెరుపు ఫీల్డింగ్‌తో అదరగొట్టారు. ఇంగ్లాండ్‌తో సెమీస్‌లో మ్యాచ్ చేజారిపోతున్న సమయంలో అక్షర్ పట్టిన క్యాచ్‌ల గురించి ఎంత చెప్పినా తక్కువే. 2024 అనుభవంతో ఈ ముగ్గురూ రాణించారు. గత రెండు కప్పుల్లో సిరాజ్, కుల్‌దీప్ యాదవ్‌లకు దక్కింది తక్కువ అవకాశాలే కానీ.. ఛాన్స్ వచ్చిన ప్రతిసారీ నిరాశపరచలేదు. అమెరికాపై సిరాజ్... పాకిస్థాన్‌పై కుల్‌దీప్ ప్రభావవంతంగా బౌలింగ్ చేశారు.

## టీమిండియాకు రూ. 24.25 కోట్లు

### న్యూజిలాండ్‌కు రూ.13.08 కోట్ల ప్రైజ్ మనీ

ముంబై,మార్చి11 : టీ20 ప్రపంచ కప్ 2026 విజేతగా టీమిండియా నిలిచిన సంగతి తెలిసిందే. వరుసగా రెండోసారి, ఓవరాల్‌గా మూడో సారి పొట్టి ప్రపంచ కప్‌ను సగర్వంగా ముద్దాడి చరిత్ర సృష్టించింది. దీంతో భారత జట్టుకు బీసీసీఐ రూ.131కోట్ల భారీ నజరానాను ప్రకటించింది. ఐసీసీ కూడా టోర్నీ ప్రైజ్‌మనీ రూ.103 కోట్లకు సంబంధించిన పంపిణీ వివరాలను వెల్లడించింది. విజేతగా నిలిచిన టీమిండియాకు రూ.24.25 కోట్లు దక్కాయి. ప్రైజ్ మనీ పంపిణీ ఇలా..భారత్ (ఛాంపియన్): రూ. 24.25 కోట్లు, న్యూజిలాండ్ (రన్నరప్): రూ.13.08 కోట్లు, సౌతాఫ్రికా (సెమీ ఫైలిస్ట్): రూ.9.24 కోట్లు, ఇంగ్లండ్ (సెమీ÷నైలిస్ట్): రూ.8.96 కోట్లు, సూపర్ 8లో నిష్క్రమించిన జట్లకు.. వెస్టిండీస్: రూ.4.95 కోట్లు, పాకిస్థాన్: రూ.4.80 కోట్లు, జింబాబ్వే: రూ.4.52 కోట్లు, శ్రీలంక: రూ.4.37 కోట్లు, లీగ్ స్టేజ్ జట్లకు.. అఫ్గానిస్తాన్, ఆస్ట్రేలియా, యూఎస్ఏ: తలో రూ.2.85 కోట్లు, స్కాట్లాండ్: రూ.2.56 కోట్లు,ఐర్లాండ్: రూ.2.50 కోట్లు,ఇటలీ, నెదర్లాండ్స్, యూఏఈ, నేపాల్: తలో రూ.2.35 కోట్లు,కెనడా, నమీబియా, ఒమన్: తలో రూ.2.06 కోట్లు అందనున్నాయి.






## ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ ప్రకటన

### బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ సత్తా

న్యూఢిల్లీ,మార్చి11 : టీ20 ప్రపంచ కప్ 2026ను టీమిండియా ఘనంగా ముగించింది. వరుసగా రెండోసారి కప్‌ను ముద్దాడిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ జాబితాను ప్రకటించింది. ఇందులో భారత బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ సత్తా చాటారు. అభిషేక్ శర్మ తన స్థానాన్ని పదిలపర్చుకుని అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. కాగా టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శనలు చేసిన ఇషాన్ కిషన్ రెండోస్థానానికి దూసుకొచ్చాడు. టీ20 ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఆరంభంలో ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. అతడి ప్రదర్శనతో టీ20 ర్యాంకింగ్స్‌లో అతడి స్థానాన్ని కోల్పోవచ్చనే చర్చ కూడా జరిగింది. ఎట్టకేలకు ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి అదరగొట్టాడు. దీంతో అతడి స్థానంలో పదిలం అయింది. 875 పాయింట్లతో అభిషేక్ శర్మ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు గత రెండేళ్లు జట్టులోనే లేని ఇషాన్ కిషన్.. దేశవాళీలో సత్తా చాటి తుది జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అద్భుత ప్రదర్శనలతో ఔరా అనిపించాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 871 పాయింట్లతో రెండోస్థానంలోకి దూసుకొచ్చాడు. 742 పాయింట్లతో తిలక్ వర్మ ఏడో స్థానంలో ఉండగా.. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(722) తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తన స్థానాన్ని కోల్పోయాడు. పొట్టి ప్రపంచ కప్ టోర్నీలో వికెట్లు తీసినప్పటికీ ధారాళంగా పరుగులు సమర్పించుకున్న సంగతి తెలిసిందే. దీంతో అఎ÷-గానిస్తాన్ బౌలర్ రషీద్ ఖాన్ 753 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. కాగా వరుణ్ చక్రవర్తి 740 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయాడు. స్టార్ పేసర్ బుమ్రా 702 పాయింట్లతో ఆరో స్థానానికి ఎగబాకాడు. ఐసీసీ ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్ జాబితాలో తొలి స్థానంలో సికందర్ రజా(328), రెండో స్థానంలో హార్దిక్ పాండ్య(299), మూడో స్థానంలో సయామ్ ఆయూబ్(275) ఉన్నారు. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్(201) తొమ్మిదో స్థానానికి ఎగబాకాడు.

# ధోనీ ఈ సీజన్ అంతా ఆడుతాడు

## సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ప్రకటన



చెన్నై,మార్చి11 : ఐపీఎల్ 2026 సందడి మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఇప్పటికే స్టార్ ప్లేయర్లంతా సన్నద్ధ మవుతున్నారు. అయితే ఐపీఎల్ అనగానే అభిమానుల్లో మెదిలేది ఒక్కటే ప్రశ్న.. క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీ బరిలోకి దిగుతాడా? లేదా? చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోనీపైనే ఈసారి కూడా అందరి దృష్టి ఉంది. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ఓ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సీజన్‌లో ధోనీ ఆడనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. 'ఎంఎస్ ధోనీ ఈ సీజన్‌లోనూ ఆడతాడు. అన్ని మ్యాచుల్లోనూ బరిలోకి దిగుతాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వినియోగిస్తారా? అంటే దాని గురించి నేనేం మాట్లాడలేను. అది క్రికెట్‌కు సంబంధించిన నిర్ణయం. స్టాఫ్ ఈ నిర్ణయం తీసుకుంటారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ తీసుకునేది కాదు. బ్యాటర్‌గా ఆడతాడా? వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గానా? ఇంపాక్ట్ ప్లేయర్‌గానా? అనేది వారు డిసైడ్ చేస్తారు' అని స్పష్టం చేశారు. 'టీమిండియా వరుసగా రెండు టీ20 ప్రపంచ కప్‌లను నెగ్గడం సంతోషంగా ఉంది. అందులో సీఎస్కే ప్లేయర్లు సంజు శాంసన్, శివమ్ దూబే అద్భుతంగా ఆడారు. వారి స్ఫూర్తితో ఐపీఎల్‌లో సీఎస్కే ఆటగాళ్లు ఉత్తమ ప్రదర్శన చేస్తారని భావిస్తున్నా. ఇక మా మ్యాచులన్నింటినీ చెన్నై వేదికగా ఆడతాం. తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో.. ఆటగాళ్ల ప్రయాణానికి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. పూర్తి స్థాయి షెడ్యూల్ కోసం మేమూ వేచి చూస్తున్నాం' అని తెలిపారు.




## ఐపిఎల్ తొలి షెడ్యూల్ విడుదల

### 28న బెంగుళూరుతో తొలి మ్యాచ్

ముంబై,మార్చి11 : క్రికెట్ అభిమానులు ఎప్పుడా అని ఎదురుచూస్తోన్న ఐపీఎల్ 2026 అధికారిక షెడ్యూల్ వచ్చేసింది. మార్చి 28 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. పలు రాష్ట్రాల్లో ఎన్నికల దృష్ట్యా షెడ్యూల్ విడుదల కాస్త ఆలస్యమైంది. కాగా ఎన్నడూ లేని విధంగా సరికొత్తగా ఈ సీజన్‌కు తెరలేవనుంది. ఈసారి రెండు దశల్లో ఈ టోర్నీని నిర్వహించనున్నారు. ప్రస్తుతానికి 20 మ్యాచ్‌లకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు. ఏప్రిల్ 12 వరకు ఇవి కొనసాగనున్నాయి. తొలి మ్యాచులో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్ తలపడనున్నాయి. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. 29న ముంబయి ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్; 30న రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్; 31న పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్; ఏప్రిల్ 1న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, దిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత పూర్తి షెడ్యూల్ విడుదల చేస్తారని సమాచారం.

## ఇషాన్ కిషన్ కాబోయే భార్య ఈమెనే!

భారత యువ క్రికెటర్ ఇషాన్ కిషన్.. మైదానంలో తన మెరుపు బ్యాటింగ్‌తోనే కాకుండా తన వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఘనవిజయం సాధించిన తర్వాత ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి హుండియాతో కలిసి సంబరాలు చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు సెన్సేషన్‌గా మారాయి.భారత యువ క్రికెటర్ ఇషాన్ కిషన్.. మైదానంలో తన మెరుపు బ్యాటింగ్‌తోనే కాకుండా తన వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా 2026 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఘనవిజయం సాధించిన తర్వాత ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి హుండియాతో కలిసి సంబరాలు చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు సెన్సేషన్‌గా మారాయి. టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్, ప్రముఖ మోడల్ అదితి హుండియా గత కొంతకాలంగా లవ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం వీరిద్దరి మధ్య వయసు వ్యత్యాసం గురించి సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఇషాన్ అభిమానులు ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే.. ఇషాన్ కిషన్ తన ప్రియురాలు అదితి కంటే వయసులో చిన్నవాడు. టీమ్‌ఇండియా క్రికెటర్ ఇషాన్ కిషన్ 1998లో జన్మించాడు. కానీ, ఆయన ప్రేయసి అదితి హుండియా మాత్రం 1997లో జన్మించింది. వీరిద్దరి మధ్య ఒక సంవత్సరం వయసు వ్యత్యాసం ఉంది. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్ల బాటలోనే ఇషాన్ కూడా తనకంటే వయసులో పెద్దదైన మహిళతో ప్రేమలో పడటం విశేషం. ఎవరీ అదితి హుండియా? రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన అదితి హుండియా ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ఒక ప్రముఖ మోడల్, వ్యాపారవేత్త. 2017లో మిస్ ఇండియా ఫైనలిస్ట్‌గా నిలిచిన అదితి, 2018లో 'మిస్ దివా సుప్రానేషనల్' టైటిల్‌ను గెలుచుకున్నారు. అదే విధంగా 2019లో అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల నుంచి అంతర్జాతీయ మ్యాచ్‌ల వరకు ఇషాన్‌కు మద్దతుగా ఆమె ఎప్పుడూ స్టేడియంలో కనిపిస్తూనే ఉంటారు. తాజాగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఈ కీలక మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీతో అదరగొట్టారు. భారత్ ట్రోఫీ గెలిచిన తర్వాత, మైదానంలో ఇషాన్ తన కుటుంబ సభ్యులు, అదితితో కలిసి దిగిన ఫోటోలు వైరల్ అయ్యాయి. వీరిద్దరి కెమిస్ట్రీని చూసి అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# విశ్వజి



## మహిళల్లో పెరుగుతున్న గుండె జబ్బులు..

### జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని నిపుణుల హెచ్చరిక..

సాధారణంగా గుండె జబ్బులు పురుషులకే ఎక్కువగా వస్తాయని చాలా మంది భావిస్తారు. కానీ ఈ మధ్య కాలంలో మహిళల్లో కూడా గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కోవిడ్ 19 తరువాత మహిళల్లో మరణాలకు ప్రధాన కారణం ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ అని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధిని కరోనరీ హార్ట్ డిసీజ్ అని కూడా అంటారు. కరోనరీ ఆర్టరీల్లో ప్లాక్ అనే కొవ్వు పదార్థం పేరుకుపోవడం వల్ల ఆర్టరీలు సన్నగా మారి గుండెకు సరిగ్గా రక్తాన్ని సరఫరా చేయలేవు. ఈ ప్లాక్ లో ఒక భాగం విడిపోయి గడ్డగా ఏర్పడితే, అది ఆర్టరీని పూర్తిగా బ్లాక్ చేస్తుంది. దీంతో గుండె కండరాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా ఆగిపోయి హార్ట్ ఎటాక్ వస్తుంది. మహిళలు ఎక్కువగా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యాధి మరింత తీవ్రమై మరణాలు సంభవిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు.

**ఈస్ట్రోజెన్ ముఖ్యపాత్ర..**

అలాగే పురుషుల మాదిరి మహిళల్లో ఈ వ్యాధి లక్షణాలు స్పష్టంగా కనిపించవు. అధిక అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు, మెడ, వెన్నెముకలో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ లక్షణాలను చాలా మంది తప్పుగా అర్థం చేసుకుంటారు. ఒత్తిడి, హార్మోన్ల మార్పులు, జీర్ణ సమస్యల కారణంగా ఈ లక్షణాలు కనిపిస్తున్నాయని భావించి నిర్లక్ష్యం చేస్తున్నారు. అలాగే మహిళల్లో ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ రావడానికి గల ప్రధాన కారణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మహిళల్లో గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఆర్టరీలు సులభంగా విస్తరించడానికి, రక్తనాళాల్లో ప్లాక్ పేరుకుపోకుండా చేయడంలో, రక్తప్రసరణను మెరుగుపరచడంలో ఈస్ట్రోజన్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. కానీ మోనోపాజ్ దశ తరువాత ఈస్ట్రోజన్ స్థాయి తగ్గిపోతుంది. దీంతో పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, రక్తపోటు పెరగడం, చెడు కొలెస్ట్రాల్ పెరగడం, ట్రైగ్లిజరాయిడ్ స్థాయిలు పెరగడం జరుగుతుంది. దీంతో గుండె జబ్బులు వంటి ప్రమాదాలు ఎక్కువవుతాయి.

**ఈ సూచనలు తప్పనిసరి..**

అయితే ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ చికిత్స వ్యాధి తీవ్రత, ఆర్టరీల్లో ఉన్న బ్లాకేజ్ పై ఆధారపడి ఉంటుంది. కనుక వ్యాధి ప్రారంభ దశలో ఉన్నప్పుడే గుండె ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయడం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ధూమపానానికి దూరంగా ఉండడం వంటివి చేయాలి. వ్యాధిని సరైన సమయంలో గుర్తించి వెంటనే చికిత్స తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్యంతో పాటు జీవన నాణ్యతను కూడా గణనీయంగా మెరుగుపరుచుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## అల్లంను ఇలా తీసుకోండి.. అధిక బరువు సులభంగా తగ్గుతారు..!



అల్లాన్ని మనం నిత్యం వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో అద్భుతమైన ఔషధ విలువలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అల్లం రసం తాగినా లేదా అల్లాన్ని తింటున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అనేక వ్యాధులను తగ్గించేందుకు మనకు అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లాన్ని తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. అయితే అధిక బరువును తగ్గించడంలోనూ అల్లం ఎంతగానో పనిచేస్తుంది. దీన్ని పలు విధాలుగా తీసుకోవడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

అల్లం, నిమ్మరసం.. అల్లంలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాల వల్ల శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. అల్లంను వాడితే అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఆకలి పెరుగుతుంది. ఆకలి లేని వారు అల్లం రసంను తాగుతుంటే ఫలితం ఉంటుంది. అల్లంను తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అల్లం వల్ల పొట్ట దగ్గర ఉండే కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసిక ప్రశాంతతను సైతం ఇది అందిస్తుంది. ఒక పాత్రలో కొన్ని నీటిని తీసుకుని అందులో కొద్దిగా అల్లాన్ని తురిమి వేయాలి. అనంతరం ఆ నీళ్లను బాగా మరిగించాలి. తరువాత వాటిని వడకట్టి అందులో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా రోజూ పరగడుపున తాగాల్సి ఉంటుంది. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

అల్లం రసం, తేనె.. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొద్దిగా అల్లం వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను వేసి కలపాలి. తరువాత ఆ నీళ్లను తాగాలి. వీటిని కూడా ఉదయం పరగడుపునే తాగాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగుతుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువును తగ్గించడంలో ఈ మిశ్రమం కూడా బాగానే పనిచేస్తుంది. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా అల్లం రసం, తేనె కలిపి ఉదయం పరగడుపునే తాగాలి. రోజూ ఇలా చేస్తుండాలి. దీని వల్ల కూడా బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. ఈ మిశ్రమం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు సైతం తగ్గిపోతాయి. సలాడ్స్‌తో.. మీరు రోజూ తినే పండ్లను ముక్కలుగా కట్ చేసి సలాడ్‌లా చేసుకుని అందులో చిన్నపాటి అల్లం ముక్కలను కలిపి తినవచ్చు. ఇలా తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. మీరు తినే ఆహారంలోనూ ఇలా అల్లం ముక్కలను కలిపి తినవచ్చు. ఈ విధంగా అల్లంను తీసుకుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. కేవలం బరువు తగ్గడమే కాకుండా ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

## సమ్మర్‌లో తాగాల్సిన జ్యూస్ ఇదే..దీని ప్రయోజనాలు తెలిస్తే అర నిమిషం ఆగరు!



సమ్మర్‌లో ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చాలామంది రకరకాల కూల్ డ్రింక్స్, జ్యూస్ లు తాగుతుంటారు. అయితే మనదేశంలో చాలామంది జ్యూస్ లు అయినా లేదా కూల్ డ్రింక్ లు అయినా తాగేటప్పుడు చల్లగా ఉందా లేదా అని చూసుకుంటారు తప్ప అది ఆరోగ్యానికి మేలు చేస్తుందా హాని చేస్తుందా అని చూసేటోళ్లు తక్కువమంది ఉంటారు. సమ్మర్ లో అసలు తాగాల్సిన జ్యూస్ ఏదైనా ఉందంటే అది వెలగపండు జ్యూస్ మాత్రమే. దీనిని బేల్ జ్యూస్ అని కూడా పిలుస్తారు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సంప్రదాయ సమ్మర్ సూపర్ ఫుడ్ వెలగపండు. దీంతో చేసిన డ్రింక్ తీసుకోవడం వేసవిలో చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బేల్ పండును శివుడికి ఇష్టమైనదిగా భావిస్తారు. దీనిని వుడ్ ఆపిల్ అని కూడా అంటారు. ప్రాచీన ఆయుర్వేదంలో దీనికి ఒక ముఖ్యమైన స్థానం ఉంది. ఎండాకాలంలో దాహాన్ని తీర్చడానికి,ఫ్రెష్ గా, ఆరోగ్యకరమైన పానీయం కోసం చూస్తున్నట్లయితే బేల్ జ్యూస్ ఒక అద్భుతమైన ఎంపిక. ఇది కేవలం తాజాదనాన్ని ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యాన్ని అనేక విధాలుగా మెరుగుపరుస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి,బీటా-కెరోటిన్, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మెరుగుపరచడంలో, హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడతాయి. ఈ డ్రింక్ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది, ఇది మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారడమే కాకుండా శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. బేల్ జ్యూస్ ఉపయోగాలు ఇవే బేల్ జ్యూస్ వేసవిలో శరీరాన్ని చల్లగా, తాజాగా ఉంచడంలో సహాయపడుతుంది. వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. ఇది మలబద్ధకం, విరేచనాలు, అసిడిటీ వంటి కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అధిక ఫైబర్ కలిగి ఉండటం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది కంటి ఆరోగ్యంగా ఉంచుతుంది. తయారీ విధానం వెలగపండు జ్యూస్ తయారు చేయడానికి ముందుగా దానిని బాగా కడిగి, దాని పై తొక్కను తీసివేసి లోపలి గుజ్జును తీయాలి. తర్వాత గుజ్జును నీటిలో వేసి బాగా కలిపి వడకట్టాలి. రుచికి తగినంత చక్కెర, తేనె లేదా బెల్లం కలిపి చల్లగా తీసుకోవాలి. మీరు కావాలనుకుంటే కొద్దిగా నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించవచ్చు, ఇది జ్యూస్‌కు మరింత తాజాదనాన్ని ఇస్తుంది. వెలగపండు వేడిగా ఉంటుందా లేదా చల్లగా ఉంటుందా? వెలగపండు స్వభావరీత్యా వేడిగా ఉంటుంది కానీ దాని రసం శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడుతుంది. అందుకే బేల్ జ్యూస్ వేసవిలో శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. బేల్ జ్యూస్ తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. వడదెబ్బ తగిలే అవకాశం కూడా తగ్గుతుంది. వేసవి కాలంలో శరీరం అధిక వేడికి గురవుతుంది, దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. బేల్ జ్యూస్ తాగడం వల్ల శరీరం లోపలి నుండి చల్లబడుతుంది,వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజూ వెలగపండు జ్యూస్ తాగవచ్చా వేసవిలో రోజూ బేల్ జ్యూస్ తాగాలనుకుంటే అది మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది, కానీ దానిని ఎక్కువగా తాగకూడదని గుర్తుంచుకోండి. రోజూ ఒక గ్లాసు బేల్ జ్యూస్ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది, వెలగపండు జ్యూస్ రక్తాన్ని శుద్ధి చేసే గుణాలను కూడా కలిగి ఉంది కాబట్టి చర్మానికి సంబంధించిన సమస్యలు దీంతో దూరమవుతాయి. ఇది చర్మంపై మొటిమలు, మచ్చలు, ఇతర ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. వెలగపండు జ్యూస్‌లో ఉండే యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. వెలగపండు జ్యూస్ రోజూ తాగడం వల్ల శరీరంలో నీటి కొరత ఉండదు. శరీరం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంటుంది, దీని వల్ల వేసవిలో డీహైడ్రేషన్ సమస్య ఉండదు. వేసవిలో చెమట ఎక్కువగా పట్టడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది. బేల్ జ్యూస్ తాగడం వల్ల శరీరానికి అవసరమైన నీరు అందుతుంది, డీహైడ్రేషన్ వల్ల వచ్చే అలసట, ఇతర సమస్యలను నివారించవచ్చు. వెలగపండు విటమిన్ సి తో నిండి ఉంది, ఇది మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.

# మార్కెట్

## అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వేర్‌హౌస్‌లపై బీఐఎస్ దాడులు..

### రూ.లక్షల విలువైన ప్రొడక్ట్స్ సీజ్..!




అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వేర్‌హౌస్‌లపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గురువారం భారీ దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా సరైన నాణ్యతా ధ్రువీకరణపత్రాలు లేని ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నది. మార్చి 19న మోహన్ కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అమెజాన్ సెల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గిడ్డంగిలో ఈ దాడి 15 గంటల పాటు తనిఖీలు నిర్వహించింది. గీజర్లు, ఫుడ్ మిక్సర్లు సహా 3500పైగా ఎలక్ట్రిక్ ఉత్పత్తులను బీఐఎస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ దాదాపు రూ.70లక్షలు. ఫ్లిప్‌కార్డ్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాకార్ట్ సర్వీసెస్‌పై నిర్వహించిన దాడుల్లో అవసరమైన తయారీ గుర్తులు లేని 590 జతల స్పోర్ట్స్ ఫుట్‌వేర్‌ను స్వాధీనం చేసుకున్నామని.. వాటి విలువ రూ.6లక్షలుగా ఉంటుందని అధికారిక ప్రకటనలో బీఎస్ఐ పేర్కొంది. నాణ్యత ప్రమాణాలు పాటించేలా దేశవ్యాప్తంగా చేపడుతున్న డ్రైవ్‌లో భాగంగా ఈ-కామర్స్ వేర్‌హౌస్‌లలో తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గత నెలలో ఢిల్లీ, గుర్గావ్, ఫరీదాబాద్, లక్నో, పెరంబుదూర్ సహా అనేక ప్రాంతాల్లో ఇదే తరహాలో దాడులు జరిగాయని పేర్కొంది. వినియోగదారుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించేందుకు ఈ దాడులు కీలకమైన ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం 769 ఉత్పత్తి కేటగిరీలకు బీఐఎస్ నుంచి తప్పనిసరిగా ధ్రువీకరణ అవసరం. సరైన లైసెన్స్ లేకుండా ఈ వస్తువులను అమ్మడం, పంపిణీ చేస్తే చట్టపరంగా జరిమానా విధించనున్నది. 2016 బీఐఎస్ చట్టం ప్రకారం జైలు శిక్షతో పాటు జరిమానాలు విధించే అవకాశం ఉంది. అయితే, ఈ దాడులపై అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఇప్పటి వరకు స్పందించలేదు.

## పెరుగుతున్న వంట నూనె ధరలు..

### మిడిల్ ఈస్ట్ సంక్షోభంతో దిగుమతుల్లో ఆలస్యం



'ఎంకి పెండ్లి సుబ్బి చావుకొచ్చింది' అన్నట్టుగా.. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం భారత్‌ను ప్రభావితం చేస్తున్నది. ఇప్పటికే ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లేక అల్లాడిపోతుంటే.. వంటనూనెల సరఫరాను కూడా మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు దెబ్బతీస్తున్నాయి. ఇక పశ్చిమాసియాలో నెలకొన్న ఈ సంక్షోభం.. ఇంకా ముదిరితే భారత్‌కు భారీ నష్టాలేనన్న అంచనాలు మొదలయ్యాయి. అన్ని రకాల చమురు అవసరాలకు విదేశాలపైనే ఆధారపడాల్సి వస్తున్నది మరి.

న్యూఢిల్లీ : వాహనాల ఇంధన సమస్యతో సతమతమవుతున్న భారత్‌కు.. వంటనూనెల తలనొప్పి మొదలైందిప్పుడు. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ దాడులు, ప్రతిదాడుల ప్రభావం కేవలం ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ సరఫరానేగాక.. సోయా, సన్‌ఫ్లవర్ పామాయిల్ దిగుమతులపైనా కనిపిస్తున్నది మరి. ప్రస్తుతం దేశీయ వంటనూనెల అవసరాలు మూడింటా దాదాపు రెండు వంతులు (66 శాతం) దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇక దేశ, విదేశీ విపణులలో నెలకొన్న పరిణామాల దృష్ట్యా రిటైల్ మార్కెట్‌లో వంటనూనెల ధరలు క్రమేణా పెరుగుతున్నాయి. దీంతో సహజంగానే కొనుగోలు పెరుగుతున్నది. ఫలితంగా డిమాండ్‌కు తగ్గ సరఫరా కోసం వ్యాపారులు విదేశాల నుంచి మరింతగా వంటనూనెల్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. అయితే అసలే భారమైన సరుకు రవాణా ఖర్చుల నడుమ కొత్తగా కొంటున్న వంటనూనెలు సకాలంలో చేతికందక డీలర్లు అవస్థలు పడాల్సి వస్తున్నది. మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలతో కార్గో షిప్‌ల రాకపోకలు అంతంతమాత్రంగా సాగుతున్నాయి. నడుస్తున్న ఆ కొద్ది నౌకలూ చుట్టూ తిరిగి వస్తుండటంతో ఆలస్యంగా గమ్యం చేరుతున్నాయి.

**ఇదీ సంగతి..**

ప్రపంచంలోనే వంటనూనెల దిగుమతిలో భారత్ అగ్రగామిగా ఉన్నది. అర్జెంటీనా, బ్రెజిల్ నుంచి సోయానూనెను దేశీయ దిగుమతిదారులు ప్రధానంగా కొంటున్నారు. అలాగే రష్యా, ఉక్రెయిన్‌ల నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ పెద్ద మొత్తంలో భారత్‌కు వస్తున్నది. ఇండోనేషియా, థాయిలాండ్, మలేషియాల నుంచి పామాయిల్‌ను కొంటున్నాం. అయితే సాధారణంగా అర్జెంటీనా, బ్రెజిల్ నుంచి భారత్‌కు సముద్ర మార్గం ద్వారా వంటనూనెల దిగుమతులు రావాలంటే 6 వారాలపైనే పడుతుంది. రష్యా, ఉక్రెయిన్‌ల నుంచి నల్ల సముద్రం మీదుగా సరుకు చేరాలంటే 3-4 వారాల సమయం తీసుకుంటున్నది. ఇక ఆసియా దేశాల నుంచే పామాయిల్ దిగుమతులు అవుతున్నా ఇంచుమించుగా వారం సమయం అవుతున్నది. కానీ గల్ఫ్ దేశాలు అగ్ని గుండంలా మారడంతో ఈ వంటనూనెల దిగుమతి ఆలస్యమవుతున్నదిప్పుడు. ముఖ్యంగా రష్యా, ఉక్రెయిన్‌ల నుంచి ఎర్ర సముద్రం మీదుగా భారత్‌కు రావాల్సిన సన్‌ఫ్లవర్ ఆయిల్.. ఆఫ్రికా చుట్టూ తిరిగి వస్తున్నది. అమెరికాకు అండగా ఉంటున్నారని పొరుగు దేశాలే లక్ష్యంగా ఇరాన్ బాంబుల వర్షం కురిపిస్తున్నది. తమ భూభాగంలోని హొర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. ఈ మార్గంలో వెళ్లే నౌకలపై దాడులు చేస్తున్నది. దీంతో దూరమైనా సురక్షిత మార్గాల్లోనే నౌకలు వెళ్లాల్సి వస్తున్నది. ఫలితంగా నౌకల ఇంధన ఖర్చుతోపాటు సరుకులపై బీమా వ్యయం కూడా పెరిగిపోతున్నది. అలాగే సరుకు కనీసం 10 రోజులు ఆలస్యంగా వస్తుండటంతో వ్యాపారులపై టన్నుకు 20 డాలర్లు, ఆపై భారం పడుతున్నది. తెచ్చిన వాణిజ్య రుణాలకు వడ్డీ భారం కూడా పెరిగిపోతున్నది.

**ద్రవ్యోల్బణ భయాలు..** పశ్చిమాసియా సంక్షోభం.. భారత్‌లో ద్రవ్యోల్బణ భయాలకు దారితీస్తున్నది. ఇప్పటికే వంటగ్యాస్ ధర సిలిండర్‌కు రూ.60 పెరిగింది. త్వరలో పెట్రోల్, డీజిల్‌తోపాటు ఇతర ఇంధన ధరలూ పెరుగుతాయన్న అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ఇక వంటనూనెల ధరలూ విజృంభిస్తున్నాయి. దీంతో అటు రిటైల్, ఇటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణ గణాంకాలు ఈసారి భారీగానే నమోదు కావచ్చన్న విశ్లేషణలైతే ఉన్నాయి. ఇదే జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లను పెంచే వీలుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# తిరుమలపై అనకొండలను పంపిస్తున్న జగన్

**ఆదిశేషుడి ముందు అనకొండలు ఏమీ చేయలేవు**
**ఆనాడే పరకామణి చోరీ కేసును ఎందుకు తొక్కిపెట్టారు**
**కమిషన్లు తీసుకోలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా**
**మాజీ టిటిడి ఛైర్మన్ భూమనకు భానుప్రకాశ్ సవాల్**



తిరుపతి,మార్చి11 : తాడేపల్లి ఆదేశాలతో తిరుమలపై అసత్య ప్రచారాలకు పాల్పడతున్నారని, తిరుమలను లక్ష్యంగా చేసుకుని వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిలో ఉన్న జగన్.. ఏడుకొండలపైకి అనకొండలను పంపిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని అనకొండలు వచ్చినా ఆదిశేషుడి ముందు తోక ఆడించలేరని మండిపడ్డారు. 11 నెలల క్రితం జరిగిన ఘటనను నిన్న జరిగినట్లుగా కరుణాకర్ రెడ్డి నానా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పరకామణిలో చోరీకి యత్నించినప్పుడు పెంచలయ్య అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని మేం జైలుకు పంపాం. గతంలో రవికుమార్ దొరికితే మీరేం చేశారు? వాటాలు పంచుకుంది మీరు కాదా? విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ ద్వారా రవికుమార్ విజువల్స్‌ను మాయం చేసింది మీరు కాదా? శ్రీవారి హుండీలో కానుకలు పడకుండా వైకాపా కుట్ర చేస్తోంది‘ అని భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. తిరుమల పరకామణి చోరీ కేసుపై ఆనాడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నాటి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ రోజు సాక్షి పత్రికలోనూ ఈ వార్త ప్రచురితమైందని తెలిపారు. అయితే ఇప్పుడు దాన్ని కొత్తగా జరిగినట్టు పెద్ద అక్షరాల్లో వార్తలు రాయడం వెనుక తిరుమల హుండీకి కానుకలు రాకుండా చేసే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. 2023, జూన్ 13న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు శివశంకర్ అనే విజిలెన్స్ అధికారి.. భక్తుల నుంచి దొంగతనం చేసిన దొంగను ఆలయంలో పట్టుకున్నారని తెలిపారు. ఆ దొంగ నుంచి శివశంకర్ డబ్బులు కొట్టేశారని భాను ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. అతన్ని ప్యారెంట్ డిపార్ట్‌మెంట్‌కు పంపి కరుణాకర్ రెడ్డి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రవికుమార్ ఇష్యూలో సాక్ష్యాలను తారుమారు చేయడంలో శివశంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. హుండీలో దొంగతనం చేసిన రవికుమార్‌తో చెట్టుకింద పంచాయితీ చేసి భాగాలు పంచుకున్నారని వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో అవినీతి జరగలేదని తడిబట్టలతో తాను కాణిపాకంలో ప్రమాణం చేస్తానని.. కమిషన్లు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా? అని భూమన కరుణాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. తన పార్టీకి తాను ఏమిటో తెలుసన్నారు. నెయ్యి కొరత ఉందని తిరుమలను టార్గెట్ చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారు ప్రింట్ చేసిన భగవద్గీత ముందు మాటలో 'మాట తప్పని.. మడమ తిప్పని' అని రాసుకున్నారని.. కానీ కంటెంట్ లేని లక్షల పుస్తకాలు గోదాముల్లో పడి ఉన్నాయని సెటైర్ విసిరారు. టీటీడీపై చేసే రాజకీయ ఆరోపణలకు టీటీడీ ఈవో సమాధానం చెప్పాల్సిన పని లేదన్నారు. టీటీడీకి ఉన్న క్రెడిబిలిటీని దెబ్బతీయడానికి తాడేపల్లి ప్యాలెస్ అనకొండలను వదులుతోందని ఆరోపించారు. తిరుమలలో ఆదిశేషుడు ఉన్నారని.. వారి ముందు ఈ అనకొండలు ఏమీ చేయలేవని భాను ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతేడాది జనవరి 11న పరకామణిలో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెంచలయ్య 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు యత్నించినప్పుడు తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ అప్రమత్తంగా వ్యవహరించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు చెప్పింది. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు తెలిపింది. ఈ ఘటనను వక్రీకరించి పరకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగినట్లు, రూ.కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని ప్రకటనలో పేర్కొంది.

## కృష్ణానదిలో పడి అన్నదమ్ముల మృతి

### మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

పల్నాడు,మార్చి11 : బర్రెలను మేపేందుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు కృష్ణానదిలో జారిపడి మృతి చెందిన విషాద సంఘటన చింతలపాలెం మండలంలోని చింత్రియాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింత్రియాల గ్రామానికి చెందిన సైదు హుస్సేన్ ఇద్దరు కుమారులు సమీర్ (15), సద్దాం (13) లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో ఉర్దూ మీడియం మదర్సా పాఠశాలలో చదువుతున్నారు. రంజాన్ సెలవులు రావడంతో స్వగ్రామమైన చింత్రియాల గ్రామానికి వచ్చారు. ఈ సెలవు రోజుల్లో అన్నదమ్ములు ప్రతిరోజులాగే మంగళవారం బర్రెలను మేపేందుకు కృష్ణానది ఒడ్డుకు వెళ్లారు. బర్రెలకు నీరు తాగించేందుకు కృష్ణానది దగ్గరికి తీసుకెళ్తున్న సమయంలో ఒక్కసారిగా సద్దాం జారి నదిలో పడిపోయాడు. అతడిని కాపాడేందుకు అన్న సమీర్ కూడా వెంటనే నదిలోకి దిగాడు. అయితే నది లోతు ఎక్కువగా ఉండడంతో ఇద్దరూ నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనను గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, మత్స్యకారులు కలిసి చాలా సేపు నదిలో వెతికారు. అయినప్పటికీ మంగళవారం మృతదేహాలు లభ్యం కాలేదు. బుధవారం ఎన్.డి.ఆర్.ఎఫ్ బృంధం, మత్స్యకారులు, స్థానికులు, పోలీసులు నదిలో సహాయక చర్యలు చేపట్టి ఇరువురి మృతదేహాలను బయటకు తీశారు. ఈ సంఘటనతో మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో దుఃఖ వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నది దగ్గరికి వెళ్లేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

## ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి 374 కోట్ల రూపాయల నిధులు

హైదరాబాద్,మార్చి11 : పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్స్ క్రింద ఎస్సీ విద్యార్థులకు బోధనా రుసుములు మరియు మెయింటెనెన్స్ చార్జీలను 2024-25 సంవత్సరం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో చెల్లిస్తున్నాయన్న విషయమూ, అట్టి సొమ్ము విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరంలో ఇప్పటికి రూ. 374.00 కోట్ల నిధులు, రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన 83239 మంది ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడమైనది. ఇందులో రాష్ట్రప్రభుత్వం తన వాటా కింద రూ.173.00 కోట్లు విడుదల చేయగా కేంద్రప్రభుత్వం రూ. 201.00 కోట్లు విడుదల చేసింది. విద్యార్థులు తమకు చెందిన మెయింటెనెన్స్ అమౌంట్ ను మినహాయించుకుని, బోధానా రుసుమును (ట్యూషన్ ఫీజు) ఇతరేతర రుసుములను కళాశాలకు చెల్లించాల్సి ఉంటుంది. ఉపకారవేతన నిధులు జమ చేయబడిన విద్యార్థుల వివరాలు సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్ ఈ-పాస్ లాగిన్స్ లో పొందుపరచడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాం. నిధులను విడుదల చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రివర్యులు ఆర్థిక శాఖామాత్యులు భట్టి విక్రమార్క రికి ఉపకారవేతనాలు పొందిన విద్యార్థులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నిధుల విడుదలకై విశేషమైన కృషి చేసిన ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఎస్సీ విద్యార్థులందరూ మనస్ఫూర్తిగా తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## లోక్‌సభ స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం..

### రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్



లోక్‌సభలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు స్పీకర్ ఓంబిర్లాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. బుధవారం సాయంత్రం జరిగిన మూజువాణి ఓటింగ్‌తో అవిశ్వాసం వీగిపోయింది. ఓటింగ్ అనంతరం సభను గురువారానికి వాయిదావేశారు. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గత నెలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం ఆయనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీనిపై మంగళవారం, బుధవారం చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో తీర్మానం వీగిపోయింది. తీర్మానానికి కావాల్సిన సభ్యుల సంఖ్యా బలం లేకపోవడంతో తీర్మానం వీగిపోయింది. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు చేశారు. 'సభలో ప్రతిపక్ష నేత మాట్లాడటాన్ని ఎవరు డిసైడ్ చేస్తారు. స్పీకరా.. కాదు. మీరే నిర్ణయించుకోవాలి. కానీ, మీకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు జర్మనీ, ఇంగ్లండ్‌లలో ఉంటారు. 16వ లోక్‌సభలో రాహుల్ గాంధీ హాజరుశాతం 52. సగటున 80 శాతం. 17వ లోక్‌సభలో ఆయన హాజరు శాతం 51. సగటున 66 శాతం. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీలు మొత్తం 157.55 గంటలు మాట్లాడారు. అందులో రాహుల్ గాంధీ ఎన్నిగంటలు మాట్లాడారు. ఆయనను ఎవరు ఆపారు..? లోక్‌సభను తక్కువ చేసేందుకు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు. రాహుల్ చర్యలు సరైనవి కావు. కాంగ్రెస్ పార్టీలో ఎందరో సీనియర్లు ఉన్నారు. ఈ విషయంలో రాహుల్ గాంధీకి మార్గనిర్దేశకత్వం చేయండి. శశి థరూర్ వంటి వారు ఆయనకు సలహాలివ్వాలి. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకురావడం మామూలు విషయం కాదు. ఇది సరైంది కాదు. స్పీకర్ ఏ ఒక్క పార్టీకి చెందిన వ్యక్తి కాదు. సభను నిష్పాక్షికంగా నడిపే వ్యక్తి" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం

### ఇద్దరు పంచాయితీ కార్యదర్శులు సస్పెన్షన్

రంగారెడ్డి,మార్చి11 : రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' అమలులో అలసత్వం వహించిన అధికారులపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సంబంధిత సిబ్బందిపై వేటు వేశారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో విఫలమైన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం. సరోజపై ఈ చర్యలు తీసుకున్నారు. పై అధికారుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే విధులకు గైర్హాజరు కావడం, కార్యాలయ రికార్డుల నిర్వహణలో అస్తవ్యస్తంగా వ్యవహరించడం ఆమె సస్పెన్షన్‌కు ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఇదే మండలంలోని కాశిరెడ్డి గూడ పంచాయతీ కార్యదర్శి కె. వాసవాచారి కూడా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారు. ప్రజా పాలన లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవ్వడం, రోజువారీ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడంతో ఆయనపై కూడా వేటు పడింది. ఈ నెల 9వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి (డిపివో) సురేష్ మోహన్ ఫరూక్ నగర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో పనుల తీరును పరిశీలించిన ఆయన పలు లోపాలను గుర్తించి కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ఆధారంగానే క్రమశిక్షణా చర్యలు అమలయ్యాయి. కేవలం కార్యదర్శులనే కాకుండా.. పర్యవేక్షణలో విఫలమైన ఉన్నతాధికారులను కూడా కలెక్టర్ వదలలేదు. మండలంలోని కార్యదర్శులకు సరైన దిశానిర్దేశర చేయడంలో విఫలమైన ఫరూక్ నగర్ మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) ఎం. జయంత్ రెడ్డికి ఛార్జ్ మెమో జారీ చేశారు. కందుకూరు మండలంలోని కందుకూరు, ముచ్చర్ల, కొత్తగూడ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను కార్యదర్శులు ఇంద్రసేన రెడ్డి, శ్రీహరి, నరేందర్ గౌడ్లకు డీపీఓ షోకాజ్ నోటీసులు అందజేశారు.

## మహిళా సమస్యల పరిష్కారం కోసం జన్ సున్వాయ్

**వేగంగా, పారదర్శకంగా సమస్యల పరిష్కారానికి చొరవ**
**రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ**

విజయవాడ,మార్చి11 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో జన్ సున్వాయ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. బుధవారం విజయవాడలోని గోపాల్ రెడ్డి రోడ్డు నందుగల జల వనరుల నిర్వహణ, సమగ్ర రైతు శిక్షణ కేంద్రంలో ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి వచ్చిన మహిళల ఫిర్యాదుల విచారణతో పాటు కొత్త ఫిర్యాదులను స్వీకరించి విచారించారు. అనంతరం మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... 9వ తేదీన నెల్లూరు జిల్లాలో జన్ సున్వాయ్ కార్యక్రమాన్ని మొదలుపెట్టామన్నారు. ఈనెల 13వ తేదీ విశాఖపట్నంతో జన్ సున్వాయ్ కార్యక్రమం మొదటి దశ పూర్తవుతుందన్నారు. ఇప్పటినుంచి ప్రతి జిల్లాలో మహిళా సమస్యలపై జన్ సున్వాయ్ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. మహిళా సమస్యల పరిష్కారమే అజెండాగా వేగవంతంగా, పారదర్శకంగా సమస్యలను అధికారులతో కలిసి పరిష్కరిస్తామన్నారు. విచారణ అధికారుల పనితీరుపై బాధితులు అసంతృప్తి చెందితే వారి స్థానంలో మరో అధికారిని నియమించాలని జిల్లా ఎస్పీలకు సూచిస్తామన్నారు. జన్ సున్వాయ్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని పెండింగ్ కేసుల విచారణ తో పాటు కొత్త కంప్లైంట్ లు కూడా రావడం ఇందుకు నిదర్శనమన్నారు. మహిళా జన్ సున్వాయ్ లో ఎక్కువగా గృహహింస, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, మోసపూరిత వివాహాలు, డొమెస్టిక్ వైలెన్స్, వంటి కేసులు ఎక్కువగా మహిళా కమిషన్ దృష్టికి వచ్చాయన్నారు. మహిళా సమస్యలను పరిష్కరించి వారికి అండగా నిలబడి పోరాటం చేయటానికి మహిళా కమిషన్ సిద్ధమన్నారు. న్యాయవాదులను పెట్టుకోలేని వారికోసం న్యాయవాదులను నియమించి వారికి న్యాయ సహాయం కూడా చేస్తామన్నారు. మహిళలను ఇబ్బందులకు గురి చేసే ఏ ఒక్కరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ పూజిత, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డిపిఓ జ్యోతి, ఏసీపీలు వెంకటేశ్వరరావు, ప్రసాదరావు,దుర్గారావులు పాల్గొన్నారు

## అమెరికా ఆర్థిక సంస్థలపై దాడుల చేస్తాం

### అమెరికా యుద్ధంపై ఇరాన్ హెచ్చరిక

టెహ్రాన్,మార్చి11 : ఇరాన్- ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమై 12వ రోజుకు చేరుకుంది. ఇదే సమయంలో యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు సిద్ధమని ఇరాన్ ప్రకటించింది. ఇకపై అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ సెంట్రల్ ఆపరేషనల్ కమాండ్ ఖాటమ్ అల్ అన్బియా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ సంస్థలు, బ్యాంకులకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఒక కీలక బ్యాంకుపై ఇజ్రాయెల్ అర్ధరాత్రి దాడి చేసింది. ఈ ఘటనలో చాలా మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై తాము కూడా ఇలాగే అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడి చేస్తామని, అక్కడి ప్రజలు ఆ ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఇరాన్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ తమ బ్యాంకులపై దాడి చేయడం ద్వారా తాము కూడా అలాంటి సంస్థలపై దాడులు చేసేందుకు తగిన కారణాన్ని ఇచ్చిందని ఇరాన్ తెలిపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ సహా గల్ఫ్ కంట్రీస్‌లోని అమెరికాకు చెందిన సంస్థలపై దాడులు చేసేందుకు ఇరాన్ సిద్ధమవుతోంది. ఈ దాడులకు సంబంధించి అమెరికన్ సంస్థల టా÷-గ్గ్÷ట్ లిస్టును ఇరాన్ ప్రకటించింది. ఇందులో ప్రముఖ అమెరికన్ టెక్ కంపెనీలు, ఇన్‌ఫ్రా కంపెనీలున్నాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, పాలంటిర్, నివిడియా, ఒరాకిల్ వంటి సంస్థలున్నాయి. ఈ సంస్థలు గల్ఫ్ కంట్రీస్‌లో, ఇజ్రాయెల్‌లలో పలు ఆఫీసుల నుంచి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ప్రస్తుతానికి ఇరాన్, ఇజ్రాయెల్ ఒకరిపై ఒకరు చమురు సంస్థలు, ఆర్థిక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసుకుంటున్నాయి. యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి నుంచి చమురు రవాణా నిలిచిపోవడంతో ఇండియా, చైనా వంటి పలు ఆసియా దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

## ఎల్పీజీ సిలిండర్ల కొరత..

### రోజుకు రెండు పూటలే భోజనం.. బెంగళూరు హాస్టళ్ల నిర్ణయం

దీవఅస్త్రుశ్రీబతీబ : ఎల్పీజీ సిలిండర్ల కొరత దేశంలోని మెట్రో నగరాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. వాణిజ్య సిలిండర్లకు కొరత ఏర్పడటంతో కర్ణాటక రాజధాని బెంగళూరులో రెస్టారెంట్లు, హోటల్ ఇండస్ట్రీ ఇబ్బంది పడుతోంది. ఈ ప్రభావం ఇప్పుడు పీజీ (పెయింగ్ గెస్ట్) అకామడేషన్స్‌పై కూడా పడింది. దీంతో బెంగళూరు పీజీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గెస్ట్‌లకు అందించే ఆహార పదార్థాల (మెనూ) విషయంలో మార్పులు చేశాయి. ఇకపై వీక్ డేస్‌లో రోజుకు రెండు మీల్స్ మాత్రమే అందిస్తామని ప్రకటించింది. వీకెండ్స్‌లో మాత్రం మూడు మీల్స్ అందిస్తామని అసోసియేషన్ తెలిపింది. తాత్కాలికంగా ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపింది. సోమవారం నుంచి శుక్రవారం వరకు రెండు మీల్స్ మాత్రమే అందిస్తారు. అంటే ఈ ఐదు రోజులు బ్రేక్‌ఫాస్ట్ ఉండదు. అలాగే, శని, ఆదివారాల్లో మాత్రం బ్రేక్‌ఫాస్ట్‌తో కలిపి మూడు సార్లు భోజనం అందిస్తారు. అలాగే అత్యధికంగా గ్యాస్ వినియోగించి తయారు చేసే దోశ, చపాతి, పూరి వంటివి అందించరు. వీటి బదులు తక్కువ గ్యాస్ అవసరమయ్యే బిసిబెలెబాత్, చిత్రాన్నం, పులిహోర వంటి రైస్ ఐటమ్స్ అందిస్తారు. అలాగే తక్కువ గ్యాస్ అవసరమయ్యే లేదా అసలు గ్యాస్ అవసరమే లేని సలాడ్స్ వంటివి అందించాలని కూడా పీజీ అసోసియేషన్ నిర్ణయించింది.

## డ్వాక్రా ఉత్పత్తులకు ప్రమోషన్

### కలెక్టర్లకు సిఎం చంద్రబాబు సూచన

అమరావతి,మార్చి11 : డ్వాక్రా ఉత్పత్తులను ప్రమోట్ చేయాలని కలెక్టర్లను ఏపి సిఎం చంద్రబాబు ఆదేశించారు. బుధవారం కలెక్టర్లతో నిర్వహించిన భేటీలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్' అంశంపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ డ్వాక్రా ఉత్పత్తులను 'స్వయం' బ్రాండ్ పేరుతో ప్రమోట్ చేస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అమూల్ తరహాలో స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ చేయాలని చెప్పారు. డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు స్వయం పేరిట బ్రాండింగ్.. లోగో ఏర్పాటు చేశామన్నారు. మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ తరహాలో బ్రాండింగ్‌కు కృషి చేయాలని కోరారు. అమూల్ తరహాలోనే సహకార విధానంలో మార్కెటింగ్ జరగాలన్నారు. డ్వాక్రా మహిళలు రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారని, వారికి రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయి అని చంద్రబాబు తెలిపారు.

## అగ్నిప్రమాదంపై విచారణ

### ఆదేశించిన హోంమంత్రి అనిత

అమరావతి,మార్చి11 : అమరావతిలోని వెలగపూడి అగ్నిప్రమాదం ఘటనపై హోంమంత్రి అనిత విచారణకు ఆదేశించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా కుట్ర కోణం దాగి ఉందా? అనే అంశాలపై విచారణ చేపట్టాలన్నారు. ఘటనాస్థలంలో సమీప పొలం నుంచి మంట వచ్చిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు చెప్పారు. పొలంలో గడ్డి పేర్చి నిప్పుపెట్టిన ఆనవాళ్లను చూపించారు. అమరావతిలో వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన మంటలు చెలరేగి ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన ఎ÷-లాస్టిక్ పైపులు దగ్ధమయ్యాయి. భారీగా మంటలు ఎగసిపడటంతో పరిసరాల్లో దట్టంగా పొగ అలముకొంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేశారు. అయితే ఘటనపై అనుమానాలు రావడంతో విచారణకు ఆదేశించారు.

## వివేకా హత్య కేసులో సుప్రీం విచారణ

### అవినాశ్ బెయిల్ రద్ద పిటిషన్లు తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ,మార్చి11 : మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో మూడో సప్లిమెంటరీ ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు కోర్టుకు సీబీఐ తెలిపింది. తమ దర్యాప్తు పూర్తి చేసినట్లు సీబీఐ తరపు న్యాయవాది చెప్పారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సునీత తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. దీంతో ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టును ఆశ్రయించ వచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం పేర్కొంది. ట్రయల్ కోర్టులో సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు వెలువరించాలని ఆదేశించింది. కడప వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. మూడో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసినట్లు న్యాయస్థానానికి సీబీఐ అధికారులు తెలిపారు. తమ దర్యాప్తు పూర్తి చేసినట్లు సీబీఐ తరపు న్యాయవాది వెల్లడించారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సుప్రీంకోర్టుకు సునీత తరఫు న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని విషయాలు, ఆధారాల కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టులో సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు వెలువరించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఛార్జిషీట్ దాఖలు పూర్తి అయినందున నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ జరపాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. నిందితుల బెయిల్ రద్దు చేయాలని దర్యాప్తు సంస్థ, సునీత దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఈ కేసులో ట్రయల్ త్వరగా పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది.

## బ్యాంక్‌లోకి చొరబడి.. గన్‌పాయింట్‌లో బెదిరించి.. 13 లక్షలు లూటీ

జంషెడ్‌పూర్: జార్ఖండ్‌లో దారుణం జరిగింది. జెంషెడ్‌పూర్‌లోని ఓ జాతీయ బ్యాంకులోకి పట్టపగలే దోపిడీ జరిగింది. మాస్కులు ధరించిన ఆరుగురు వ్యక్తులు 13 లక్షలు లూటీ చేశారు. ఈస్ట్ సింగ్‌బమ్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. బ్యాంకు భోజన విరామ సమయంలో దుండగులు చొరబడ్డారు. గన్‌పాయింట్‌లో ఉద్యోగుల్ని బెదిరించారు. ఆ తర్వాత లూటీకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. బ్యాంకు సిబ్బందికి చెందిన బంగారు గొలుసులు, మొబైల్ ఫోన్లు, వ్యాలెట్లు కూడా చోరీ చేశారు. ఐసీఐసీఐ బ్యాంకులో సుమిత్ కుమార్ గుప్తా అనే ఐటీసీ ఉద్యోగి నగదు డిపాజిట్ చేస్తున్న సమయంలో క్రిమినల్స్ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో బ్యాంకులో విచారణ చేపట్టేందుకు సిటీ ఎస్పీతో పాటు ఇతర సీనియర్ అధికారులు అక్కడకు చేరుకున్నారు. నిందిత వ్యక్తులు చాలా పక్కగా ఈ దోపిడీకి పాల్పడినట్లు ఎస్పీ రాజ్‌కుమార్ మెహతా తెలిపారు.





## రవితేజ సినిమాలో కీలకంగా..

ఓ అరడజను హిందీ సినిమాల్లో ప్రస్తుతం భాగమై ఉన్నది ముంబయ్ సోయగం తమన్నా భాటియా. వీటిలో కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమాలు కొన్నుంటే, ప్రత్యేక గీతాల్లో నర్తిస్తున్న సినిమాలు కొన్నున్నాయి. 'పురుషన్' అనే ఓ తమిళ సినిమాలో కూడా ఈ అందాలభామ నటిస్తున్నది. తెలుగులో నటించిన 'దటీజ్ మహాలక్ష్మి' సినిమా విడుదల కావాల్సివుంది. ఇదిలావుంటే.. తాజాగా టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న ఓ ప్రస్టేజియస్ సినిమాలో కీ రోల్ పోషించేందుకు తమన్నా ఇటీవలే సైన్ చేసిందట. ఆ సినిమా మరేదోకాదు, రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఇరుముడి'. ఇప్పటివరకూ వచ్చిన రవితేజ సినిమాలకు భిన్నంగా, భావోద్వేగాలతో కూడిన ఓ వినూత్న కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, కథలోని కీలకమైన ఓ పాత్రకు తమన్నాను దర్శకుడు శివ నిర్వాణ ఎంపిక చేశారట. త్వరలోనే తమన్నా ఈ సినిమా సెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది.ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం విదితమే.




## ది ప్యారడైజ్‌లో ఆయా షేర్ సాంగ్ పాపులర్


మూవీలో నాని నేపథ్యంపై కాసర్ల ఫీలర్

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతానికి 'ది పారడైజ్' అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమాను ఒక పూర్తిస్థాయి రా అండ్ రస్టిక్ సినిమాగా రూపొందిస్తున్నారు మేకర్స్. నాని కెరీర్‌లోనే మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ ఊహించని విధంగా ఈ సినిమాలో ఒక రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగా వర్కవుట్ అయింది, ప్రేక్షకులలో అంచనాలు రేకెత్తించింది. ఇక తాజాగా రిలీజ్ అయిన 'ఆయా షేర్' సాంగ్ బాగా ప్రేక్షకులలోకి వెళ్ళింది. ముఖ్యంగా సాంగ్ భిన్నంగా ఉండడంతో, ఈ సాంగ్ వినేందుకు శ్రోతలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సాంగ్ రాసిన లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ మీడియాతో ఈ సాంగ్ విశేషాలు పంచుకున్నారు. అయితే ఈ విశేషాలు పంచుకుంటున్న క్రమంలో ఆయన ఈ సినిమాలో నాని నేపథ్యం గురించి చెప్పుకొచ్చారు. నిజానికి ఈ సినిమాలో నాని ఒక వేశ్యా వాటికలో ఉంటాడని ముందు నుంచి ప్రచారం జరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు నాని తెగ పేరును పొరపాటున కాసర్ల శ్యామ్ సంబోధించారు. ఈ తెగ 'సవారి తెగ' అని కాసర్ల శ్యామ్ చెప్పుకొచ్చారు. ఈ సాంగ్ చేయడం తనకు చాలా అదృష్టమని, 'దసరా' తర్వాత తనకు ఈ సినిమా కూడా అంత పేరు తెచ్చే సినిమా అవుతుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.

## సుడిగాలి సుధీర్ ..మూవీ గోట్

ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మార్చి 26న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. త్వరలోనే ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ.. ప్రస్తుతం గోట్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలువబోతుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుందని. తప్పకుండా ఈ చిత్రం అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత అన్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి, సర్వధమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, బ్రహ్మాజీ, పృథ్వీ, ఆడుకాలం నరేష్, రాజేంద్రన్, ఆనంద్ రామరాజ్, చమ్మక్ చంద్ర, పమ్మి సాయి, నవీన్ నేని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, నేపథ్య సంగీతం: మణిశర్మ, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఆడిషనల్ డీఓపీ: సన్నీ కూరపాటి, ఎడిటర్: విజయ్ ముక్తవరపు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, , కో ప్రొడ్యూసర్: సమైరా రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, దర్శకత్వం: వేదవ్యాస్, నిర్మాత: చంద్రశేఖర్ మొగుళ్ళ






## పొరపాటు కామెంట్స్

### మహేశ్ అభిమానులకు హరీష్ క్షమాపణలు

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు దర్శకుడు హరీష్ శంకర్ క్షమాపణలు చెప్పాడు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రమోషన్స్ సమయంలో జరిగిన ఒక చిన్న పొరపాటు ఈ వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ అభిమాని ఒకరు ఎక్స్ వేదికగా ఈ సినిమా మహేష్ బాబు రికార్డులను బద్దలు కొట్టాలనే అర్థం వచ్చేలా ఒక పోస్ట్ చేశారు. దీనికి హరీష్ శంకర్ రిప్లై ఇవ్వడంతో మహేష్ బాబు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ వివాదం ముదరడంతో హరీష్ శంకర్ వెంటనే స్పందిస్తూ వివరణ ఇచ్చారు. షూటింగ్ పనుల్లో మరియు సెన్సార్ కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల ఆ ట్వీట్‌ను పూర్తిగా చదవకుండానే, కేవలం అభిమాని ఉత్సాహాన్ని చూసి పొరపాటున స్పందించానని ఆయన పేర్కొన్నారు. తనకు మహేష్ బాబు అంటే ఎంతో గౌరవమని, గతంలో ఆయన నటించిన 'పోకిరి' సినిమా గురించి కూడా తాను ఎంతో పాజిటివ్‌గా మాట్లాడానని గుర్తుచేశారు. అంతేకాకుండా, రాజమౌళి– మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా పెద్ద రికార్డులు సృష్టించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన రిప్లై వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే బేషరతుగా క్షమాపణలు కోరుతున్నానని హరీష్ శంకర్ ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సమయంలో తాను కావాలని ఇలాంటి వివాదాలు చేసే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు.





## త్రిష, విజయ్‌లది వ్యక్తిగత వ్యవహారం

### నటి ఖుష్బూ కామెంట్

తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రీ కళగం అధినేత విజయ్ మరియు హీరోయిన్ త్రిషల వ్యక్తిగత జీవితంపై నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిష కలిసి ఒకే కారులో రావడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారనే వార్తల మధ్య వీరిద్దరూ కలిసి కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వివాదంపై ఖుష్బూ స్పందిస్తూ.. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని పేర్కొంది. విజయ్, త్రిషల వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉంటుందో తనకు అర్థం కావడం లేదని.. అది వారి పర్సనల్ లైఫ్ అని, దానిని గౌరవించాలని సూచించింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదం ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. ప్రజలు చాలా తెలివైన వారు. ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు అని తెలిపింది. నటులైనా, రాజకీయ నాయకులైనా వారు కూడా మనలాగే సాధారణ మనుషులని, వారి ప్రైవసీని దెబ్బతీయడం సరికాదని ఈ సందర్భంగా ఖుష్బూ చెప్పుకొచ్చింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com